వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం27, డిసెంబర్, 2022 16 పేజీలు

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి



16లో..

# రామప్పలో రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



2లో..

రామప్పలో రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
28న రామప్పకు రాష్ట్రపతి రాక
ఆఘామేఘాలపై అభివృద్ధి పనులు
పనులు పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ
27,28 తేదీలలో టూరిస్టులకు నో ఎంట్రీ

ములుగు, ప్రభాతవార్త : భారతదేశ ప్రథమ పౌరురాలు, దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 28 న ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయ దర్శనానికి వస్తున్న నేపథ్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య నేతృత్వంలో ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రాష్ట్రపతి పర్యాటనకు ఏర్పాట్లు పూర్తయినట్లు సోమవారం తెలిపారు. సాక్షాత్తు రాష్ట్రపతి దేవాలయం దర్శనానికి వస్తున్న క్రమంలో అధికారులు అప్రమత్తమయ్యారు.



# సిఎం వస్తారా..రారా..

## హక్కు పత్రాల కోసం గిరిజనుల ఎదురుచూపులు



వివరాలు 2లో..

ప్రభాతవార్తప్రతినిధి,మహబూబాబాద్: పోడు భూమి సమస్య గిరిజనులకు ప్రభుత్వానికి మధ్య చిన్నపాటి అగాధమే ఏర్పడిందని చెప్పుకోవచ్చు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో 2006కు ముందు పోడు సాగులో ఉన్న గిజనులకు హక్కుపత్రాలు ఇచ్చారు. అయితే కేవలం 30శాతం మాత్రమే ఇవ్వగా ఇంకా 70 శాతం ఇవ్వాల్సి ఉండగా ఇదే సమయంలో తెలంగాణ ఉద్యమ తీవ్రత వైస్ మరణం అటుతర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దీంతో మిగిలిన పోడు రైతులకు హక్కుపత్రాలు ఇవ్వలేదు. తెలంగాణ ఏర్పడటంతో దాదాపుగా అందరికి అంటే అటుతర్వాత 2013లోపు సాగులో ఉన్న పోడు రైతులకు కూడా పట్టాలు వస్తాయని ఎంతో ఆశతో ఉండెను. కాని తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలిచిప్రభుత్వం ఏర్పాటు చేసినా, పోడు ఊసుఎత్త లేదుకదా హరితహారం పేరుతో పోడు భూములను గుంజుడు మొదలు పెట్టారు. దీంతో అనుకున్నది ఒకటిఅయితే జరిగింది మరోటి కావడంతో గిరిజనులు తమ పోడు భూములను

## గ్రామాల్లో అభివృద్ధి మరచిన పాలకులు

కనపడని పారిశుధ్యం, పట్టించుకోని గ్రామాధికారులు



16లో..

## మానుకోట మున్సిపాలిటిలో అక్రమ నిర్మాణాలు

పాలకమండలి, అధికార యంత్రాంగం ఉండీ లేనట్లేనా?
ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొడుతుంది ఎవరు?
ఆ భూమి నాదే అంతా నా ఇష్టం
పానుగోటి ఆసుపత్రి యాజమాన్యం

2లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త: మానుకోట మున్సిపాలిటీలో అనుమతి లేని నిర్మాణాలు గత కొన్ని నెలల నుండి యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఇంత జరుగుతున్నప్పటికీ మున్సిపాలిటీ పాలకమండలి, అధికార యంత్రాంగం ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఇలాంటి నిర్మాణాలు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా ఒకప్పుడు మహబూబాబాద్ మేజర్ గ్రామ పంచాయితీగా ఉన్న సమయంలో పంచాయితీ రాజ్ చట్ట ప్రకారం పట్టణంలో అప్పటి అధికారులు ఇచ్చిన అనుమతుల ప్రకారం అనేకమంది ఇళ్ల నిర్మాణం చేసుకున్నారు.



# రామప్పలో రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రపతి రాక షెడ్యూల్ విడుదలైన మరుసటి రోజు నుండి కలెక్టర్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ నేతృత్వంలో వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లలో తలమునకలయా ్యరు. రాష్ట్రపతి పర ్యటన ప్రశాంతంగా జరిగేలా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. పురావస్తు శాఖ ఆధ ్వర్యంలో పాత్‌వేల నిర్మాణం, 25 వేల చదరపు మీటర్ల మేర కొరియన్ గ్రాస్, అంతర్గత మెటల్ రోడ్ల నిర్మాణంతో పాటు ఆలయ ఆవరణంతా పచ్చదనంగా మార్చుతున్నారు. రామప్ప తూర్పు ముఖ ద్వారం వైపు 100 ఫీట్ల బీటి రోడ్డు వేస్తుండగా దాదాపు పనులు పూర్తికావచ్చాయి. ఆలయం సమీపంలో మైదానంలో మూడు హెలీకాప్టర్‌లు ల్యాండ్ అయ్యేలా హెలీప్యాడ్ నిర్మాణం చేశారు. ఏయిర్‌ఫోర్స్ విమానం రామప్పకు వచ్చి ట్రయల్ రన్ చూసుకోగా అధికారులు రామప్పలో మకాం వేశారు. విద్యుత్ శాఖ అధికారులు పాత కరంటు స్తంబాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేసి విద్యుత్ వైర్లను అమర్చారు. రామప్పకు వస్తున్న వీవీపీల కోసం ప్రజాప్రతినిధులకు, అధికారులకు వేరు వేరుగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. రామప్ప సరస్సు కట్టకు వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా మట్టిపోసి విస్తరణ పనులు చేపట్టారు. ఆలయ పరిసరాలలోని శిలా ్ఫలాలను క్రమపద్ధతిలో అమర్చడంతో పాటు ఆలయ సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయి.

### రామప్పలో భారీ భద్రతా ఏర్పాట్లు...

రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ములుగు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ నేతృత్వంలో ములుగు ఏఎస్పీ సుధీర్ ఆర్ కేకాన్‌లు ప్రతిరోజూ రామప్పకు వచ్చి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అధికారులకు సలహాలు సూచనలు అందిస్తున్నారు. బారీకేడ్లను ఏర్పాటు చేయడం, డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ బృందాలు రామప్ప ఆలయ పరిసరాలను తనిఖీ చేస్తున్నారు. నలుగురు ఎస్పీలు, 10 మంది ఏఎస్పీ, డీఎస్పీలు, 15 మంది సిఐలు, 30 మంది ఎస్సైలతో పాటు సుమారు 500 మంది పోలీసులు, మహిళా పోలీసులు విధులు నిర్వహించనున్నారు. కేంద్ర బలగాలు వచ్చి రామప్పలో సోమవారం రిహార్సల్ చేశాయి. రామప ్పలో ఈ నెల 27, 28 వ తేదీలలో దర్శనాలను నిలిపివేశారు. భక్తులు ఎవరు కూడా రామప్పకు రావద్దని ఆర్కియాలజీ అధికారి మల్లేశం కోరారు.

### రాష్ట్రపతి పర్యవటన వివరాలు...

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 28 సాయంత్రం 3 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో రామప్పకు చేరుకోనున్నారు. హెలీప్యాడ్ నుండి బ్యాటరీ కారులో నేరుగా రామప్ప దేవాలయం వస్తారు. ఆలయ పూజారులు, అధికారులు సన్నాయి వాయిద్యాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతారు. రామప్ప దేవాలయంలోని మూలవిరాట్ రుద్రేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆలయం విశిష్టతను తెలుసుకున్న తర్వాత యునెస్కో గుర్తింపు కోసం తయారు చేసిన డోసియర్‌ను ఇంటాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు రాష్ట్రపతికి అందజేయనున్నారు. కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రసాద్ పథకంలో భాగంగా కామేశ్వర ఆలయ పునర్నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులకు చెందిన రెండు శిలాఫలకాలను ఆవిష్కరించనున్నారు. దేశ రాజధాని పరంపర ఏజెన్సీ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.





# మానుకోట మున్సిపాలిటిలో అక్రమ నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి..)

తర్వాత మహబూబాబాద్ మేజర్ గ్రామ పంచాయితీ నుండి మున్సిపాలిటీ, జిల్లా కేంద్రంగా ఏర్పడ్డ తర్వాత మున్సిపల్ చట్టప్రకారం అధికారులు ఇచ్చే అనుమతుల మేరకు ఎవరైనా సరే ఇంటి యజమానులు ఇళ్లను నిర్మించుకోవాలి. ఇప్పుడు అలా కాకుండా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ సెంటర్ నుండి నెహ్రూసెంటర్ వరకు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన ఓ ఇంటి యజమాని తనకున్న స్థలంలో మున్సిపాలిటీ చట్టప్రకారం ఇళ్లు గాని, ఇతర వ్యాపార, వాణిజ్య సంస్థకు ఉపయోగపడే భవనాలు గాని నిర్మాణం చేసేటప్పుడు ఖచ్చితంగా ఇంటి చుట్టూ సుమారు మూడున్నర మీటర్ల స్థలం వదిలి భవనాలను నిర్మించుకోవాలి. అలా కాకుండా పొనుగోటి ఆసుపత్రి పేరుతో కొద్దిపాటి అనుమతులు మున్సిపాలిటీలో తీసుకొని దాని ఆధారంగా బహుళ అంతస్థుల నిర్మాణం చేపడుతున్నారు. ఈ విషయం మున్సిపాలిటీ అధికారులు, పాలక మండలికి తెలియకుండా ఉంటుందా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారి ప్రక్కన ఇంత పెద్ద ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా పొనుగోటి ఆసుపత్రి పేరుతో భవన నిర్మాణం చేస్తుంటే మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా మున్సిపాలిటీలో ఇలాంటి భవనాలకు అనుమతులు ఇచ్చే టౌన్‌ప్లానింగ్ అధికారులు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడెక్కడ భవనాలు నిర్మాణం జరుగుతున్నాయి? వాటికి అనుమతులు ఉన్నాయా లేవా? ఒకవేళ ఉంటే ఎంతవరకు ఉన్నాయి. వీటన్నింటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి న బాధ్యత అధికారులపైన ఎంతైనా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాగే కొనసాగితే మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం కూడా గండిపడక తప్పదని పేర్కొన్నారు. ఇదే విషయమై పొనుగోటి ఆసుపత్రి యజమానిని కొంతమంది అడిగితే నేనొక్కడినే ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నానా, పట్టణంలో అనేకమంది ఇలా పెద్ద పెద్ద భవనాలు నిర్మించుకొన్నారని పొంతన లేని సమాధానం చెపుతున్నారన్నారు. అయితే దీనిపై మున్సిపాలిటీ అధికారులను గతంలో వివరణ కోరగా మున్సిపాలిటీ చట్టప్రకారం మూడంతస్తుల వరకే అనుమతులు ఉన్నాయని ఎవరైనా మరో అంతస్తు నిర్మించుకుంటే ప్రభుత్వానికి రుసుము చెల్లించి అనుమతులు వచ్చిన తర్వాత నిర్మాణాలు చేసుకోవచ్చని అధికారులు తెలియచేశారు. ఇంత అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ అరికట్టాల్సి న అధికారులు స్పందించకపోవడం పట్ల పట్టణ ప్రజలకు అనుమాలు కలుగుతున్నాయి. గతంలో పొనుగోటి ఆసుపత్రి అక్రమ నిర్మాణంపై వార్తా దినపత్రికలో కథనాలు వచ్చినప్పటికీ కనీస పరిశీలన చేయకపోవటమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టణంలో జరిగే అనేక అక్రమ నిర్మాణాలు గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నేడు వామనావతారము

## -నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం శ్రీస్వామి వారు వైకుంఠ ఏకాదశిఅధ్యయనోత్సవాలను పురస్కరించుకుని దశవతారాలలో భాగంగా నాలుగవ అవతారమైన నరసింహావతారంలో



భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం అర్చకులు, అధికారులు ఉదయాన్నే మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ నరసింహావతారంలో ఉన్న శ్రీసీతారామ చంద్రస్వామి వారి ఉత్స వ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణం జరిగే మిథిలాస్టేడియంకు తీసుకుని వచ్చారు. నరసింహావతారంలో ఉన్న భద్రాద్రి రాముడిని భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నులారా వీక్షించారు. మహారాజభోగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం తిరువీధి సేవ జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మధ్యాహ్నం హరికథ కాలక్షేపాన్ని నిర్వహించారు. మంగళవారం స్వామి వారు వామనావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# సిఎం వస్తారా..రారా..

(మొదటి పేజీ తరువాయి..)

కాపాడుకోవడం కోసం ప్రభుత్వంతో ప్రత్యక్ష పోరుకు దిగటం ఈ సందర్భంలోనే పోడు రైతులకు పారెస్ట్ అదికారులమద్య ఘర్షణలు చోటు చేసుకోవడం అనేకమందిపై ప్రభుత్వం కేసులు నమోదు జెళ్లకు పంపడం అనేక ఘటనలు జరిగిన సమయంలోనే మరల 2018లో తిరిగి రెంవసారి ఎన్నికలు జరగటంతో గిరిజనుల ఓట్లకోసం టిఆర్ఎస్ అదినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిర్ గిరిజనులు అదికంగా ఉన్న నియోజకవర్గాలలో జరిగిన ఎన్నికలసభల్లో ఈసారి తమ ప్రభుత్వం అదికారంలోకి రాగానే పోడుభూముల సమస్యను శ్వాసితంగా పరిష్కరిస్తానని తానే వచ్చి గ్రామాలలో కుర్చివేసి కూర్చుని సమస్యతీరేదాక ఉండి ఎవ్వరి భూములకు వారి అప్పగించి పోతానని ఇల్లందు మణుగూరు మహబూబాబాద్ అదిలాబాద్ అసిఫాబాద్ సభలలో చెప్పి అదికారంలోకి వచ్చిన తర్వాత రేపుమాపు అంటూ ఒకవైపు చెబుతూనే మరోవైపు పారెస్ట్ సిబ్బందిని ప్రభుత్వం పోడు భూములను స్వాదీనం చేసుకుని అందులో హరితహారం మొక్కలు పెంచాలని అదేశాలు ఇవ్వడంతో సమస్య మరల మొదటికి వచ్చింది. ఇప్పుడు టిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉంటూ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్దులగెలుపులో బాగస్వాములైన సిపిఐ, సిపియం పార్టీలు కూడా పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్‌తోపాటు గిరిజనుల తరుపున అందోళనలు చేపట్టారు. అయినా ప్రభుత్వ పాతపాటనే వినిపించింది. ఇదే సమయంలో తాము అదికారంలోకి వచ్చి వెంటనే పోడు రైతులకు హక్కుపత్రాలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పడమేగాక పోడు రైతులపక్షాన పోరాడుతున్నది. రాష్ట్రంలో జరుతున్న రాజకీయ పరిణామాలు ఇదే సమయంలో మరల ఎ్నకలు సమీపించడంతో సియం కెసిఆర్ పోడు రైతులకు హక్కుపత్రాలు ఇస్తానని అందుకు మానుకోటలోనే శ్రీకారం చుడుతానని చెప్పడంతో గిరిజనుల్లో అనందం వ్యక్తం కావడమేగాక తాము ఇన్ని ఏండ్లుగా ఎదురు చూస్తున్న సమస్యకు పరిష్కారం లబిస్తుందని ఎంతో అశతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్రమంత్రలు యర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్‌లు కూడా మానుకోటలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి సియం మానుకోటకు వచ్చి తన చేతుల మీదుగానే హక్కుపత్రాలు ఇస్తారని చెప్పారు. అమేరకు లక్షమందితో జరిగే సభాస్థలంను కూడా చూడటంతోపాటు సిద్దంచేశారు. ముందుగా సియం డిసెంబరు4న అని ప్రచారం అటుతర్వాత డిసెంబరు6 అటుతర్వాత డిసెంబరు14అని చెప్పినప్పటికి సియం రాకపోవడంతో గిరిజనుల్లో అందోళన వ్యక్తమవుతుంది. బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు తర్వాత సియం జాతీయ రాజకీలవైపుగా ఎక్కువదృష్టి పెట్టడంతో మానుకోటకు అసలు వస్తారా..రారా..అనే అనుమానాలు ఒకవైపు వ్యక్తం చేస్తున్న గిరిజనులు మరోవైపు తమకు బతుకు దెరువుగా ఉన్న పోడు భూముల హక్కుపత్రాల కోసం సియం రాక కోసం ఎదురు చూపులు.

# రామయ్య సేవలో దూదిమెట్ల బాలరాజుయాదవ్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రా చలం శ్రీసీతారామ చంద్రస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవెలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. దూదిమెట్ల బాలరాజు కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. అనంతరం శ్రీకృష్ణ దేవాలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ సేవాసమితి, యాదవ సంఘం ఆధ్వర్యంలో బాలరాజు యాదవ్‌ను ఘన స్వాగతం పలికి సన్మానించారు.

ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ .. సీఎం కేసిఆర్ ఇచ్చిన అవకాశంతో కార్పొరేషన్ చైర్మన్ అయ్యాయని అన్నారు. అర్హులైన ప్రతి యాదవులకు గొర్రెల పంపిణీ జరిగేలా చూస్తానన్నారు. యాదవులు రాజకీయాలకు అతీతంగా ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. భద్రాచలం వచ్చిన తనకు ఘనస్వాగతం పలికిన యాదవ సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కా వెంకన్నయాదవ్, కుమ్మరికుంట సాంబశివరావు, జంగిలి సంపత్, బాసిబోయిన గంగరాజు, బాలకృష్ణ, జెట్టి రామకృష్ణ, జక్కుల సందీప్‌యాదవ్, చందు, పండు, రాము, పాల్గొన్నారు.

# త్యాగాలు తప్ప వేరే ఆలోచన తెలియని పార్టీ సీపీఐ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 98వ వార్షికోత్స వాలను బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎర్రజెండాను సీపీఐ మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ .. ఎందరో త్యాగమూర్తులు తమ ప్రాణాలను అర్పించి పేద ప్రజల కోసం జైలు జీవితాలు నిర్భంధాలు లెక్కచేయకుండా నిలబడ్డారని కావున 97 సంవత్స రాలు పూర్తి చేసుకుని 98 సంవత్స రాలైనా ర్పజల మధ్యన నిలబడిన పార్టీ సీపీఐ అని, సీపీఐకు పుట్టుక నుండి ఇప్పక వరకు పోరాటాలు, త్యాగాలు తప్ప వేరే ఆలోచన చేయలేదు కాబట్టే సీపీఐ ఇంకా ప్రజల మధ్యన ఉందన్నారు. సీపీఐ జిల్లా సమితి సభ్యుడు పేరాల క్షనివాసరావు, మండల సహాయ కార్యదర్శి పాండవుల భిక్షం, సిద్దార్ధ సుబ్బారెడ్డి, ఏఐటీసీ అధ్యక్షుడు ఎండీ సాజీద, భీమా వెంకటేశ్వరరెడ్డి, శ్రీను, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాల్గొన్నారు.

# తెలుగుదేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు చేరిక

చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ మేరకు టిడిపి బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అదువ నర్సింగరావు ఆధ్వర్యంలో వారంతా పార్టీ కండువలు కప్పుకొని చేరిపోయారు. చేరిన వారిలో మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన సొసైటి డైరెక్టర్ తెలంగాణ ఉద్యమకారుడు మల్లాడి వీరారెడ్డి, మైనార్టీ సెల్



అధ్యక్షుడు ఎండి. జానిమియా, కుక్కల సాంబయ్య, చెన్నారావుపేట బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు అల్లాడి వెంకటనారాయణ, మునుకుంట్ల సారయ్య, అన్నస్వామి, జాటోతు రవి, బిక్షపతి, బానోతు సదర్‌లాల్, శరీఫ్, విజేందర్, సాంబయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నిజమైన అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమైందన్నారు. రానున్న రోజుల్లో పార్టీకి గత వైభవం తీసుకొచ్చేలా పాటుపడుతా మన్నారు. త్వరలోనే గ్రామస్థాయి, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు.

# అర్హులైన పేద కుటుంబ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి

**-నియోజకవర్గంలో కేవలం 3వేల మందే అర్హులు ఉన్నారా..? -నిరుపేదలకిచ్చిన హామీని తుంగలో తొకనఇకన సిఎం కేసిఆర్..**

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు**

గణపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

అర్హులైన పేద కుటుంబ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్య నారాయణ రావు డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలోని ఇళ్లులేని పేద, నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వమే డబుల్‌బెడ్ రూం ఇండ్ల ను నిర్మించి ఇవ్వాలని డిమా ండ్ చేస్తూ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేప ట్టారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, ఎంపిపి కావటి రజిత-రవి, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, కో-ఆప్షన్ సభ్యుడు యండి చోటేమియా, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు వెంపటి భువనసుందర్, మాజీ జెడ్పీటీసి ముత్యాల రాజ య్య, మాజీ ఎంపిపి రామేశ్వర్ రావు, జిల్లా రైతు విభాగం అధ్య క్షులు సుంకరి సుధాకర్ రెడ్డి, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు రాజు నాయక్, సోషల్ మీడియా జిల్లా



కో-ఆర్డినేటర్ జోడు ప్రదీప్, కాంగ్రెస్ గణపురం అధ్యక్షుడు, మాజీ ప్రెసిడెంట్ దూడపాక దుర్గ య్యతో పాటు సీనియర్ నాయ కులు, గ్రామ కమిటీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపి టీసీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుని ఆత్మహత్య



మల్హర్‌రావు, డిసెంబర్ 26, ప్రభాతవార్త

ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలకేంద్రమైన తాడిచ్ల గ్రామంలో సోమవారం చోటుచేసు కుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..తిప్పని ప్రవీణ(35) అనే యువకుడు ఉదయం పని ఉందని బయటకు వెళ్లి గ్రామంలోని మానేరు సమీపంలో ఉన్న భయన్న గుట్ట వద్ద ఉన్న ఒచెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. పంట పొలాల వద్దకు వెళ్లిన రైతులు గమనించి కుటుంబ సభ్యులకు, కొయ్యూర్ పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు.కుటుంబ కలహాలతో మధ్యానికి భానిసై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఓ.బీ.సీ జనగణను చేపట్టాలి

**-బీసీ సంక్షేమ సంఘము డివిజన్ అధ్యక్షులు సొల్లి సారయ్య గౌడ్**



నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త

ఓ.బీ.సీ జనగణను చేపట్టాలని నర్సంపేట బీసీ సంక్షేమ సంఘము డివిజన్ అధ్యక్షులు సొల్లి సారయ్య గౌడ్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఓ.బీ.సీ జన గణన చేపట్టాలని నర్సంపేట పట్టణంలో నీలరపు నరేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సొల్లి సారయ్య గౌడ్ మాట్లాడుతూ దేశంలో 141 కోట్ల జనాభా ఉన్న మన దేశంలో ఓ.బీ.సీ జనాభా లెక్క తెలువక ఓ.బీ.సీ జనాభా ప్రజలు స్వతంత్రం వచ్చినప్పటినుండి ఒకే ఒక్కసారి ఓ.బీ.సీ.జనాభా లెక్కలు చేశారు.ఓ.బీ.సీ ప్రజలు దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలతో అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటుంది.వెంటనే ప్రభుత్వం జనగణను చేపట్టాలని సారయ్యగౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో సంభారతి మల్లేశం, బొచ్చు రాజు, ఉదుత రవి. కంచె కుమారస్వామి, ప్రసాద్, సర్వేషం, సాంబయ్య, సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో పలువురు చేరిక



పలిమెల, డిసెంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని పంకెన గ్రామానికి చెందిన యండి దస్తగిరి, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్‌లీడర్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్యాగాలు తప్ప వేరే ఆలోచన తెలియని పార్టీ సీపీఐ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 98వ వార్షికోత్సవాలను బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎర్రజెండాను సీపీఐ మండల కార్యదర్శి ముత్యాల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముత్యాల మాట్లాడుతూ .. ఎందరో త్యాగమూర్తులు తమ ప్రాణాలను అర్పించి పేద ప్రజల కోసం జైలు జీవితాలు నిర్బంధాలు లెక్కచేయకుండా నిలబడ్డారని కాపున 97 సంవత్సరాలు పూర్తి చేసుకుని 98 సంవత్సరాలైనా ప్రజల మధ్యన నిలబడిన పార్టీ సీపీఐ అని, సీపీఐకు పుట్టుక నుండి ఇప్పటి వరకు పోరాటాలు, త్యాగాలు తప్ప వేరే ఆలోచన చేయలేదు కాబట్టే సీపీఐ ఇంకా ప్రజల మధ్యన ఉందన్నారు. సీపీఐ జిల్లా సమితి సభ్యుడు పేరాల శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శి పాండవుల భిక్షం, సిద్ధార్థ సుబ్బారెడ్డి, ఏఐటీసీ అధ్యక్షుడు ఎండీ సాజిద, భీమా వెంకటేశ్వరరెడ్డి, శ్రీను, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న పార్టీ సిపిఐ పార్టీ



నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం 98 సంవత్సరాలుగా పోరాడుతున్న పార్టీ సిపిఐ పార్టీ అని పంజాల రమేష్ రాష్ట్ర సమితి సభ్యులు అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 98వ వార్షికోత్సవాల సందర్భంగా నర్సంపేటలో సిపిఐ కాలనీలో జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి అలాగే అంబేద్కర్ సెంటర్ పార్టీ కార్యాలయం ముందు జెండాలు ఎగురవేశారు.పంజాల రమేష్ మాట్లాడుతూ 98 సంవత్సరాలుగా భారతదేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం దున్నే వాడికి భూమి కావాలని నినాదంతోటి లక్షల ఎకరాల భూమిని పంచిన భారత కమ్యూనిస్టు పార్టీ విద్యార్థి యువజన కార్మిక కర్షక మేధావి సంపన్న వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ దేశంలో పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేట్ సంస్థలకు అమ్ముతూ ఈ దేశాన్ని దివాలా తీసే ఆర్థిక విధానాలను రూపొందిస్తూ బిజెపి అనిల్ అంబానీ ముఖేష్ అంబానీ టాటా కంపెనీలకు ఈ దేశ సంపదను దోచిపెట్టినటువంటి విధానాలను విడనాడేంతవరకు భారత కమ్యునిస్టు పార్టీ పోరాడుతుందని ఆయన అన్నారు.

# బీసీ సేనా ప్రెసిడెంట్‌గా వడ్డె వెంకటేష్



ఖానాపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

బీసీ సేనా గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్‌గా వడ్డె వెంకటేష్‌ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు బీసీ సేనా నేష నల్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్‌కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భ ంగా వడ్డె వెంకటేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిని అప్ప చెప్పడం ప్రజాప్రతినిధులకు సంతోష ంగా ఉందని అన్నారు. బీసీ సంక్షేమం కోసం పాటుపడుతానని అన్నారు. ఖానాపురం మండల వాసికి ఇంత గొప్ప అవకాశం రావడం పట్ల పలువురు వెంకటేష్‌ను అభినందించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నెక్కొండ, డిసెంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని అలంకానిపేట ఇటీవల కాలంలో మహమ్మద్ రఫియా ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందారు సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి నిరుపేద కుటుంబకులైన రఫియా కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం కొంత నగదును ఇచ్చి ఆర్థికంగా ఆదుకున్న గ్రామ సర్పంచ్ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంటుక నర్సయ్య వార్డు మెంబర్లు చీకటి యాకలక్ష్మి ఉపేందర్, పసునూటి వెంకన్న, మాదాసు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రాయపర్తి, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన అయిత యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం వారి కుటుంబాన్ని అంబేద్కర్ సంఘం నాయకులు పరామర్శించి 10500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఐత రామచందర్, ఐత బ్రహ్మం, ఐత సాంబయ్య, ఐత సుధాకర్, ఐత ఉప్పలయ్య, ఐత యాకయ్య, అయిత మల్లేష్, అయిత సంపత్, తాటికాయల అనిల్, ఐత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవిలాల్‌తండాలో గడ్డివాము దగ్ధం

పర్వతగిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని దేవిలాల్‌తండాలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో గడ్డివాము దగ్ధమైంది. సోమవారం సాయంత్రం తండాకు చెందిన రైతు వెంకన్న కుమారుడు దేవేందర్ తన పొలాన్ని చదును చేసే క్రమంలో పొలంలో ఉన్న గడ్డిని నిప్పంటించడం జరిగింది. అది కాలుకుంటూ గడ్డివాము దగ్ధం కావడం జరిగింది. గడ్డివాము కాలుతున్న ప్రదేశంలో ఉన్న వ్యక్తులు అగ్నిమాపక బృందానికి సమాచారం ఇవ్వగా వారు వెంటనే వచ్చి మంటలు ఆర్పారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

పాలకుర్తి, డిసెంబరు26 ప్రభాతవార్త :



పర్యాటక రంగం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం మండలంలోని బమ్మెర, వల్మిడిలో జరుగుతున్న టూరిజం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా సందీప్‌కుమార్ సుల్తానియా మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలోగా టూరిజం అభివృద్ధి పనులను విగ్రహం పనులను అంతర్గత రోడ్లు తదితర మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తిచేయాలని ఆయన తెలిపారు. పనులలోనాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఆయనవెంట అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివంగత కవుల క్యాలెండర్ ఆవిష్కరణ

జనగామ కల్చరల్, డిసెంబరు26 ప్రభాతవార్త :



జనగామ అస్తిత్వ ఉద్యమాలకు పేరుగాంచిందని, ఈ ప్రాంత కవులకు, కళాకారులకు కొనాచి ప్రముఖ కవి, సామాజిక వేత్త డాక్టర్ వల్లపంట్ల నాగేశ్వరరావు అన్నారు. జనగామ బతుకమ్మ కుంట వైఎస్ఆర్సీ లయన్స్ భవన్‌లో సోమవారం జనగామ జిల్లా కవులు, కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కల్చరల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి సహకారంతో ముద్రించిన జనగామ జిల్లా దివంగత కవుల క్యాలెండరన ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేదిక కన్వీనర్ జి.కృష్ణ అధ్యక్షత వహించగా డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఉన్న కళాసంపద అమోఘమైనదని అన్నారు. కల్చరల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి మాట్లాడుతూ ఈప్రాంతంలో సాహిత్యసేద్యానికి కొదవలేదని, మరుగుపడిన కవులను వెలికి తీసే క్రమంలో తనవంతు సహకారాన్ని అందించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. విశిష్ట అతిథిగా జనగామ ఆర్డీవో మధుమోహన్ మాట్లాడుతూ జనగామ ఎప్పటినుంచో గొప్ప సాహిత్య కేంద్రమని, ఇక్కడ నిరంతరాయంగా సాహిత్య కార్యక్రమాలు జరుగుతుండడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఇలాగే వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకలజమున, కవి సౌజన్య డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, ఐక్యవేదిక కోకన్వీనర్ పెట్లోజు సోమేశ్వరచారి, జరసం అధ్యక్షులు ఐల సోమనరసింహచారి, తెరసం అధ్యక్షులు పాసుగంటి రామమూర్తి, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులలగిశెట్టి ప్రభాకర్, గడ్డం మనోజ్‌కుమార్, చిలుమోజు సాయికిరణ్, కడకంచి పాపయ్య, కొలిపాక బాలయ్య, భాస్కర్, యాదగిరి, సురేష్, వీరయ్య, శ్రీనివాసరావు, ప్రసాద్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ నుంచి బీఆర్ఎస్‌పార్టీలోకి భారీగా చేరికలు

కొడకండ్ల, డిసెంబరు26 ప్రభాతవార్త :

మండలంలోని గిర్నితండ గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్‌కార్యకర్తలు సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌పార్టీలోకి చేరారు. ధరావత్ నెహ్రూ, ధరావత్ చందర్, ధరావత్ బుజ్జమ్మ, పాప, కనకమ్మ, దేవా, హేమ, చందర్, సజ్జన్, బుజ్జి కమలమ్మను గులాబీ కండువా కప్పి మంత్రి దయాకర్‌రావు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు సింది రామోజీ, ఎంపీపీ ధరావత్ జ్యోతి, మాజీ చైర్మన్ ధరావత్ గాంధీనాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, దేవస్థానం డైరెక్టర్ కోటగిరి కుమార్‌గౌడ్, పాకాల ఉపసర్పంచ్ వల్లపురెడ్డి సుధీర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు దేశగాని సతీష్, గిర్నితండా సర్పంచ్ రాజ్‌కుమార్, గ్రామపార్టీ అధ్యక్షుడు ధరావత్ వెంకన్న, నరేష్, కిషనశ్రీను, దేవేందర్, సందీప్, గ్రామ ముఖ్యులు పాల్గొన్నారు.

-బాధిత కుటుంబానికి అండగా సీఎంఆర్ఎఫ్..:

మండలకేంద్రానికి చెందిన గుంటుక ఉపేందర్ అనారోగ్యంతో బాధపడుతుండగా రూ.2.5లక్షల ఎల్‌వోసి మంజూరుచేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈసందర్భంగా అందచేశారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు సింది రామోజీ, మాజీ చైర్మన్ ధరావత్ గాంధీనాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ యువజన సమాఖ్య మండల ఉపాధ్యక్షుడుగా బండినాగరాజు

బచ్చన్నపేట, డిసెంబరు26 ప్రభాతవార్త :



ముదిరాజ్ యువజన సమాఖ్య బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షుడిగా బండినాగరాజును నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు దాసరి క్రాంతి తెలిపారు. ముదిరాజ్ యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజ్ ఆదేశాల మేరకు ముదిరాజ్ యువత పటిష్టం కొరకు గ్రామగ్రామాన కమిటీలను ఏరాపటు చేసి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని సూచించారు. మండల ఉపాధ్యక్షునిగా ఎన్నికైన బండి నాగరాజు మాట్లాడుతూ ముదిరాజ్ సమస్యలపై పోరాడుతామని, గ్రామస్థాయి నుంచి ప్రతీ ముదిరాజ్ కుటుంబానికి అన్నివిధాల సహకారాన్ని అందిస్తూ వారి అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. ముదిరాజులను రాజకీయంగా ఎదగనీయకుండా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని, ముఖ్యంగా బీసీ డీ నుంచి బీసీ ఏకు మార్చాలని ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నాకూడా ఫలితం లేదని అన్నారు. తనపై నమ్మకంతో తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు దాసరి క్రాంతికుమార్, మండల అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లా జనరల్ సెక్రటరీ గంగరబోయిన రాజు, రఘునాథపల్లి, మండల అధ్యక్షుడు పండుగ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

అశ్వాపురం,డిసెంబర్26,ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 20వేల రూపాయల చెక్కును సోమవారం అశ్వాపురంకు చెందిన గోగినపల్లి సైదులుకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి,యువజన విభాగం మండల ప్రచార కార్యదర్శి జూపెల్లి కిరణ్,గొల్లగూడెం బీఆర్ఎస్ పార్టీ శాఖా అధ్యక్షుడు పసుల శివకృష్ణ యాదవ్,సోషల్ మీడియా ప్రచార కార్యదర్శి గజ్జి లోహిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం మైన్ వద్ద అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం అండర్‌గ్రౌండ్ మైన్ వద్ద అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సోమవారం రక్షణ కమిటీ సమావేశంలో సభ్యులు కోరారు. ఈ సమావేశంలో పలు అంశాలపై గని అధికారులతో రక్షణ కమిటీ సభ్యులు మాట్లాడారు. అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో గని మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, రక్షణ అధికారి మధుబాబు, భరత్, విజయ్‌పాల్, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ నాగెల్లి వెంకటేశ్వర్లు, తేజేష్, బాణాల ప్రసాద్, కారం శ్రీనివాస్, గంగారం, పాండు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను కార్యకర్తలు విజయవంతం చేయాలి

### -కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం

పినపాక ప్రభాతవార్త:

జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డిసెంబర్ 28న జరిగే నేపథ్యంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం సోమవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాట ఉచేయడం జరిగింది అని అన్నారు. మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ రమేష్, కొంబత్తినీ శ్రీనివాసరావు, పొనుగోటి చంద్రరావు, కొమరం చంటి, పడిగ సాయి, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పొంగులేటికి అపూర్వ ఆదరణ..

## -పలకరింపులు..

## పరామర్శలతో పర్యటన

*మణుగూరు రూరల్,డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మణుగూరు మండలంలో ఆత్మీయ పలకరింపులు,పరామర్శలలో ప్రజల నుండి అపూర్వ ఆదరణ సొంతం చేసుకోవడమే కాకుండా పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. పొంగులేటి రాకతో నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతి పల్లెలోను ప్రజలు,గ్రామస్తులు పొంగులేటికి ఘన స్వాగతం పలికారు.జనంతో మమేకమవుతూ వారి కష్టాలను,బాధలను తెలుసుకున్నారు. కొందరు జై పొంగులేటి అంటూ నినాదాలు చేశారు. గ్రామాల్లోని ప్రజలు మాఇంటికి రండి..మా ఇంటికి రండి అంటూ పొంగులేటి శ్రీనన్నను తీసుకు వెళ్లి తమ సమస్యలను వివరించారు. తొలుత మణుగూరు మండలం



పివీ కాలనీకి చెందిన పూజారి అరు ్జన్‌రావు కుమార్తె నవవధూవరులను పొంగులేటి ఆశీర్వదించారు. అనంతరం బొంబాయి కాలనీ ఉప సర్పంచ్ ఎస్‌కె.బాజీ కుమార్తె కొద్ది



రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుందని తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన ఎట్టి బాబురావుకు యాక్సిడెంట్ కావడంతో ఆయన పరిస్థితి అడికి తెలుపుకున్నారు. కుంజా రత్తమ్మ ఇటీవల మృతి చెందటంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అలాగే మణుగూరు ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన గన్నవరపు కృష్ణ కుమార్తెకు బ్యాక్ బోన్ ఆపరేషన్ నిమిత్తం ఆర్థికసాయం, విప్పల సింగారం గ్రామానికి చెందిన ,పూజారి సోమయ్య,బరిగడ హేమలత,వజ్జా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసహాయం అందజేశారు. తమ పట్ల అపూర్వ ఆదరణ చూపుతున్న నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తామన్నారు. పొంగులేటి శ్రీనన్న వెంట పినపాక నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు,ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య,ముత్తినేని సుజాత, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

## - జిల్లా ఎస్పీ వినీత్

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*



ఈ నెల 28వ తేదీన గౌరవ భారత రాష్ట్రపతి భద్రాచలం పర్యటనలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ వెల్లడించారు. సుమారు 2 వేల మంది పుఓలీసులతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు చెప్పారు. తమకు కేటాయించిన ప్రదేశాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటారని, రాష్ట్రపతి పర్యటనలో భాగంగా ఈ నెల 28న ఉదయం 7.30 గంటల నుంచి భద్రాచలం పట్టణ, పరిసర ప్రాంతాల్లో వాహన రాకపోకలకు ఆంక్షలు విధించడం జరుగుతుందని, చాలాచోట్ల వాహన తనిఖీలను నిర్వహించడం ఉంటుందన్నారు. అవసరమైన చోట ట్రాఫిక్ డైవర్షన్స్ కూడా ఉంటాయని, పోలీసు వారికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఏదైనా అత్యవసరమైతే నిరంతరం పోలీసులు అందుబాటులో ఉంటారని, డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సేవలను పొందవచ్చని కోరారు.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26:*

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ శీతాకాల విడిది కోసం హైదరాబాద్ విచ్చేసిన సందర్భంగా హాకీంపేట ఏయిర్‌పోర్ట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు.



# పట్ట పగలూ విద్యుత్ వెలుగులు...

## -పంచాయతీల్లో అధిక కరెంటు బిల్లులకు ఇదే కారణం

## -పంచాయతీల్లో కొరవడిన పర్యవేక్షణ

*ములకలపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :*

ఏజెన్సీ మండలంలో మారుమూల పంచాయతీల్లో ఉదయం, సాయంత్రం తేడా లేకుండా పగటి వేళల్లో సైతం విద్యుత్ వెలుగులు దర్శనమిస్తుండటంతో ఆయా పంచాయతీల్లో అధిక కరెంటు బిల్లులు వస్తున్నాయంటే దానికి కారణం ఆ పంచాయతీల పర్యవేక్షణ లోపమే. ఏదేమైనా పంచాయతీల్లో పర్యవేక్షణ కొరవడంతో నిత్యం రాత్రి సమయాల్లోనే విద్యుత్ దీపాలు వెలిగించాల్సి ఉండగా...సమయం, సందర్భం లేకుండా పగటి సమయంలో...పట్టపగలే విద్యుత్ దీపాలు వెలిగిస్తూ లక్షల్లో కరెంటు బిల్లులు రావడానికి కారణమవుతున్నారు



సంబంధిత శాఖ అధికారులు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని జగన్నాధపురం పంచాయతీలోని చింతలగుంపు, గొత్తికోయ గుంపు గ్రామాల్లో ఎలాంటి సమయం, సందర్భం లేకుండా పట్టపగలే విద్యుత్ దీపాలను వెలిగిస్తున్నారు. ఈ దృశ్యాలను 'ప్రభాతవార్త' తన కెమెరాలో బంధించింది. ఈ పంచాయతీల్లో ప్రతినెలా అధిక బిల్లులు వస్తున్నాయి. దీనికి కారణం..ఇలా పని ఉన్నా...లేకపోయినా విద్యుత్ దీపాలను వెలిగించడమేనని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీల అధికారులు దృష్టిసారించి విద్యుత్ దీపాలు రాత్రి సమయాల్లో మాత్రమే వెలిగేలా చూడాలని, దీనికి సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఉదయం సమయానికి వాటిని ఆఫ్ చేసేలా చూడాలని, అధిక కరెంటు బిల్లులు రాకుండా పంచాయతీలను కాపాడుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# అధికారుల కళ్లముందే ప్రభుత్వ భూమి కబ్జా

## - ప్రభుత్వ స్థలం లేదంటూ కార్యాలయాల మధ్యలో క్రీడా మైదానం ఏర్పాటు చేసిన అధికారులు

*చంద్రుగొండ, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*

సాక్షాత్తు ప్రభుత్వ అధికారుల కళ్లముందే అది వారు పనిచేసే కార్యాలయం ఆనుకొని ఉన్న కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుంది. ప్రభుత్వ స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన అధికారులు మాత్రం చంద్రుగొండ మండల కేంద్రంలో అసలు ప్రభుత్వ స్థలం లేనట్లుగా వారు పనిచేసే కార్యాలయం మధ్యలో ఉన్న ఐదారుకుంటల స్థలంలోనే క్రీడా మైదానం ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ఆటు కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కళ్లముందే కబ్జా గురవుతున్నా మనకెందుకులే అన్నట్లుగా ఉండటంతో గతంలో కొందరు ఆదివాసీలు ప్రభుత్వ భూమిని స్వాధీన పర్చుకొని చుట్టూ పెన్సింగ్ వేసుకొని ఆక్రమించుకున్నారు. మిగిలిన భూములను సోమవారం కొందరు ఎప్పుడు ఈ భూమిని కొనుగోలు చేసిన మంటూ ఒక్కో కుంటకు రూ.50 వేలు పెటిన కొన్నామంటూ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటున్నారు. అటుగా వెళ్లిన ప్రభాతవార్త రిపోర్టర్ ఆరా తీయగా అసలు విషయం బయటికి తెలిపారు. ఈభూమి తనదే అంటూ ఇమ్మడి రామయ్య బంజర గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గత ఐదారు సంవత్సరాల క్రితమే రూ.50 వేల చొప్పున అతనికి చెల్లించి తలో రెండు నుంచి ఐదు కుంటల భూమి కొనుగోలు చేసినట్లు తెలిపారు. అప్పటి అధికారులు ఇది ప్రభుత్వ భూమి అంటూ ఈ భూమిని ప్రభుత్వ జూనియర్ కాలేజీ కట్టాలంటూ ఈ స్థలాన్ని సర్వే చేశారు. అనంతరం వదిలేయడంతో ఎలాగూ నగదు పెట్టి కొనుగోలు చేసిన భూమిలో ప్రభుత్వం కల్పిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఈ స్థలంలోనే కట్టించుకునేందుకు వేచిచూస్తున్నారు. ఈలోగా మండలంలోనే కొందరు ఈ స్థలంపై తమకే హక్కు ఉందంటూ భూమిని ఆక్రమించుకోవడంతో చేసేదేమీ లేక మేము కొన్న భూమిలోనే హద్దులు పాతు కుంటున్నామంటూ సమాధానం ఇచ్చారు. ఇలానే చూసుకుంటూ పోతే మరికొద్ది రోజుల్లో వారు పనిచేస్తున్న కార్యాలయంలోనే ఉన్న భూమిని సైతం ఆక్రమించుకున్న ఆశ్చర్య పోనవసరం లేదంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసలు ప్రభుత్వ భూమి అయితే ఎవరు అమ్మారు... ఎలా కొన్నారు... వారికి సహకరించిన వారిని వెలుగులోకి తీసుకొచ్చి వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.





**- కుంట రూ.50 వేలు పెట్టి కొన్నాము : బాధితుడు సైదులు**

ఈ స్థలాన్ని ఒక్కో కుంటకు రూ.50 వేలు చొప్పున కొనుగోలు చేశాం. ఈ భూమి ఈ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తమదే అంటూ ఎప్పటినుంచో తాతల తరాల నుంచి మా స్వాధీనంలో ఉన్న భూమి అంటు ఒక్కోకుంట రూ.50 వేల చొప్పున అమ్మినట్లు బాధితుడు తెలిపారు.

**- నాకు మగదిక్కు లేదు... ఉన్నదంతా ఈ భూమి కొన్నా : మహిళా బాధితురాలు జాహీద**



ఈ స్థలాన్ని గత ఐదారు సంవత్సరాల క్రితమే ఒక్కో కుంట రూ.50 వేలు చొప్పునర మా గ్రామానికి చెందిన వ్యక్తి నుంచి కొనుగోలు చేశాం. మా ఆయన పెద్ద పది సంవత్సరాల క్రితం మరణించడంతో కుటుంబ భారం అంతా నాపై పడింది. పైసా పైసా కూడబెట్టి ఈ స్థలాన్ని కొనుగోలు చేశాను. ఈ స్థలంలోనే ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరుతున్నాం.

# నర్సంపేట నియోజకవర్గంలోని బీటీ రోడ్లకు మహార్ధశ

### -ఎమ్మెల్యే పెద్ది సదర్శన్ రెడ్డి

**నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గంలోని బిటీ రోడ్లకు మహార్ధశ పట్టిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గానికి రూ.40 కోట్లకు 30 లక్షల నిధులతో బీటీ రోడ్ల రెన్యూవల్స్, నూతన రోడ్లు మరియు బ్రిడ్జిలు మంజూరు అయ్యాయి. పూర్తికావచ్చిన టెండర్ల ప్రక్రియ వారంలో పనులు ప్రారంభం కానున్నాయి. పంచాయతీ శాఖా మాత్యులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు, రోడ్లు మరియు భవనాల శాఖా మాత్యులు ప్రశాంత్ రెడ్డి లకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా వివిధ మండల కేంద్రాల నుండి ఉన్న ప్రధాన రహదా రులన్నింటిని మరమ్మత్తులు చేయడంతోపాటు కొత్త రోడ్లను మరియు బ్రిడ్జిలను మంజూరు చేయడం జరిగింది. గత సంవత్సరంలో నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా అత్యధిక వర్షాలు



కురవడం వలన రోడ్లు ధ్వంసం అయినాయి. ధ్వంసం అయిన రోడ్లను ఇప్పుడు కొత్తగా మరమ్మత్తులతో పాటు నూతన రోడ్ల నిర్మాణాలను కూడా చేపట్టాడానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరువతో నిధులను మంజూరు చేయించారు. ఆర్ అండ్ బి శాఖా ద్వారా మంజూరు కాబడిన రోడ్ల వివరాలు: నెక్కొండ నుండి ఇనుగుర్తి వరకు(వయా సాయి రెడ్డిపల్లి)-రూ.12 కోట్లు, నర్సంపేట నుండి నెక్కొండ వరకు -రూ.6 కోట్ల 70 లక్షలు, నర్సంపేట నుండి వరంగల్ వరకు -రూ.5 కోట్ల 32 లక్షలు, నెక్కొండ నుండి ఇంటికన్నె వరకు-రూ.2 కోట్ల 48 లక్షలు, చెన్నారావుపేట నుండి గుండెంగ వరకు(వయా పాపయ్య పేట)-రూ.2 కోట్ల 46 లక్షలు, నర్సంపేట నుండి నల్లబెల్లి వరకు(వయా మాదన్న పేట)-రూ.96 లక్షలు, చెన్నరావుపేట నుండి ఉప్పరపల్లి వరకు నూతన (సీసీ) రోడ్- రూ.2 కోట్ల 50 లక్షలు, పనికర నుండి మచ్చాపూర్వరకు(వయా దీక్షకుంట)-రూ.2 కోట్ల 38 లక్షలు, జల్లి నుండి లింగగిరి వరకు-రూ.1 కోటి 50 లక్షలు, మహ్మద్ గౌసుపల్లి మరియు నందిగామ గ్రామాల మధ్యలో బ్రిడ్జి నిర్మాణం కోసం-రూ.2 కోట్ల 10 లక్షలు, మహ్మద్ గౌసుపల్లి మరియు నందిగామ గ్రామాల మధ్యలో బ్రిడ్జి నిర్మాణం కోసం-రూ.1 కోటి 90 లక్షలు. నిచోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు నిర్మాణ పనుల కోసం సోమవారం రూ.40 కోట్ల 30 లక్షలు మంజూరు చేయించడం జరిగింది.

# పాడైన రోడ్లపై మండిపడ్డ ఉప్పరపల్లివాసులు

- డప్పు చప్పుళ్లతో నిరసన ర్యాలీ
- మరమ్మత్తులపై స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం

**చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

అడుగడుగున గుంతలో రోడ్లుపాడై ప్రజలు ఇబ్బంది పడుతున్నా పాలకులు పట్టించుకోకపోవడం పట్ల మండలంలోని ఉప్పరపల్లి గ్రామస్తులు మరోసారి మండిపడ్డారు. చెన్నారావుపేట మండల కేంద్రం నుండి కోనాపురం, ఉప్పరపల్లి వరకు ఉన్నటువంటి ప్రధాన రహదారి ఎప్పుడు వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఈ దారి పొడవంతా గుంతలు పడి కడు దయనీయంగా మారిపోయింది. ఈ మార్గంలో ప్రయణించే వారంతా నిత్యం పడరాని పాట్లు పడుతున్నారు. అత్యవసర వేలల్లో రాత్రిపూట ప్రయాణించాలంటే వారి బాదలు వర్ణనాతీతంగా ఉన్నాయి. అలాగే పలు చోట్ల రోడ్డును తవ్వి పోసిన కంకరతో మరికొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు.

డప్పు చప్పుళ్లతో నిరసన ర్యాలీ....

కాగా ప్రధాన రహదారి అస్తవ్యస్థంగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం పట్ల గ్రామస్తులు తమన నిరసన గలమెత్తారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏకమయ్యారు. డప్పు చప్పుళ్లతో గ్రామంలో నిరసన ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ గ్రామ యువజన సంఘాల కోఆర్డినేటర్ గుండ్లపల్లి స్వామి, యంగ్ ఇండియాన్స్ యూత్ అధ్యక్షుడు




ఏనుగుతల నరేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు బొమ్మెర సతీష్, యువజన సంఘాల నాయకులు పరికి మదూకర్లు ప్రభుత్వ తీరుపై ద్వజమెత్తారు. రోడ్లుపాడై నెలలు గడుస్తున్నా పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళుతున్నారన్నారు. దీనిపై స్థానిక శాసన సభ్యులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని లేని పక్షంలో క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ వేడుకలు

**చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



భారత కమ్యూనిస్టు పార్టీ 98 సంవత్సరాల ఆవిర్భా వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం ఘనంగా జరిగాయి. మండల కార్యదర్శి మర్రి సాంబయ్య ఆధ్వర్యంలో వేడుకలు చేపట్టగా పార్టీ నిర్మాణ బాధ్యులు గుంపెల్లి మునీశ్వర్ జెండావిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ ఎల్లప్పుడు నిరుపేదలు, కార్మికులు, కర్షకుల వెంటే ఉంటుందన్నారు. పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు ఎన్నో అలుపెరగని ఉద్యమాలు జరిగాయన్నారు. కారన్యకర్తలు, నాయకులంతా ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అలాగే ప్రజా వ్యతిరేక విధనాలు అవలంభిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠాలు చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నర్సయ్య, మంచిక దయాకర్, సాంబయ్య, పైడి, కుమారస్వామి, సంపత్, తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ అభివృద్ధిని చూసి బిజెపిలో చేరికలు

### - రేవూరి ప్రకాష్రెడ్డి



**నల్లబెల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ అభివృద్ధిని చూసే బిజెపిలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్రెడ్డి అన్నారు. నందిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సంఘ హరిబాబు ఆదివారం భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు బిఆర్ఎస్ పేరుతో దేశ రాజకీయాలు చేస్తామని చెప్పడం సిగ్గుచేటని వారన్నారు. ఈ ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమంత్రికి ఏ వర్గం పట్ల నిజమైన చిత్తశుద్ధి లేదని అన్నారు. బంగారు తెలంగాణలో భవిష్యత్తు లేదని నిరుద్యోగులు గొర్ల కాపారులుగా పశువుల కాపరులుగా అమాలి కూలీలుగా మారాని వారు ద్వజమెత్తారు. ఇకనైనా యువత మరోసారి మోసపోకుండా రాభోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని భారీ మెజారిటితో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి బిజెపి మండల అధ్యక్షులు రేవూరి నర్సింహారెడ్డి, మండల ఉపాధ్యక్షులు వేముల రాజు, మామిండ్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




## 43వ రోజు మండల పూజ మహోత్సవం



**నర్సంపేట , డిసెంబర్ 26, ప్రభాతవార్త**

స్థానిక నర్సంపేట పట్టణంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దువాలయంలో ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో సోమవారం 22వ (ద్వివింశతి) మండల పూజ మహోత్సవంలో భాగంగా సోమవారం 43వ మహా అన్నదానం పురష్కరించుకొని పాల్గొన్న అన్నదాతలు ఎం.వినాయక్ నాయక్ కళ్యాణి, డాక్టర్ అండ్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి వనజ, ములుగు అశోక్, తాటికొండ శ్రీనివాస్ సాయి రెడ్డి కృష్ణ మహేందర్రావు సుజాత, హోలం సదాశివుడు కవిత, భూపతి కృష్ణమూర్తి పద్మ, నాగమల్ల కృష్ణమూర్తి శారద, పొలసాని వెంకటేశ్వరరావు అక్మి, బొంపల్లి సాయికిరణ్ రావు తల్లి జయలక్ష్మి, సముద్రాల రవీందర్ సుహాసిని కుమారుడు వెంకట సాయి ప్రకాష్ పుట్టినరోజు, కోనేరు రాజకుమార్ చంద్రకళ, గోపికృష్ణ రాధాకృష్ణ, ఆగ్రో ఇండస్ట్రీస్ కమలాబాబు కుమారులు రమేష్ చందా శారద సురేష్ చంద్ షీలా అశోక్ చంద్ సర్వోత వరంగల్, ఒడపల్లి గోపాలకృష్ణ సావిత్రిలు పాల్గొనగా ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి స్వామివారికి శిరస్సు పై నైవేద్యం శరణు ఘోష కీర్తనలతో భక్తి పరవశంతో మంగళ వాయిద్యాలతో తీసుకురాగా పదునెంబడి పై జ్యోతులు వెలిగిస్తూ వారి వారి నామ గోత్రచే ఆలయ అర్చకులు నిరకరసాహు అర్చనలు జరిపించగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ మంగళవారం మండల పూజ మహోత్సవం ముగింపు సందర్భంలో సమస్త జనానికి ఆలయ ప్రాంగణంలో ఉదయం 5:15 నిమిషాల నుండి మహాగణపతి హోమంతో మొదలుకొని పూర్ణాహుతి అన్నదానం తదుపరి సాయంత్రం మహా పడిపూజకు మాలధార స్వాములు భక్తులు ఆలయ కమిటీ పేవకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి భక్తుడు దోవతి లుంగి కండువా వస్త్రాన్ని ధరించి ఆలయ ప్రాంగణాన్ని అందమైన రూపంలో భక్తుల కనువిందు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, బాల్నే సర్వేషం, శ్రీరాముల శంకరయ్య, భూపతి లఇఇ్మనారాయణ, ఇరుకుల వీరేశలింగం, మాదారం రవీందర్, అనంతుల రామనారాయణ, పబ్బ రమేష్, వజినేపల్లి శ్రీనివాస్, గర్నేపల్లి శ్రీనివాస్, శింగిరికొండ వేణుగోపాల్ గుప్తా, బీరం రవీందర్ రెడ్డి, దొడ్డ వేణు, సైఫా సురేష్, కే.భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి బియ్యం పంపిణి



**చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బాదిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కంచ ఐలయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి బిల్ల ఇంద్రసేనారెడ్డిల ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి 50 కేజిల బియ్యాన్ని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మేడి సంతోష్, కన్నం వెంకన్న, చెన్నూరి స్వామి, కంచ అశోక్, మొర్రి వీరస్వామి, ఉప్పరి కొమురయ్య, కంచ ప్రభాకర్, నూనె రాంబాబు, కంచ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును ప్రారంభించిన జెడ్పి కో ఆప్షన్ వలియాబి

*ఏటూర్‌నాగారం,డిసెంబర్ 24, ప్రభాతవార్త:*

మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని హనుమాన్ నగర్‌లో సీసీ రోడ్డును సోమవారం జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికలలో బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ హనుమాన్ నగర్‌ని సందర్శించినప్పుడు గ్రామస్తుల కోరిక మేరకు మీ ఊరికి సీసీ రోడ్డు మంజూరు చేస్తానని మాట ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం సీసీ రోడ్డు మంజూరు చేయించారని, స్థానిక జెడ్పిటీసీగా గెలిచి ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. సీసీ రోడ్డు మంజూరు పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, సర్పంచ్ చేల లక్ష్మీ వినయ్ కుమార్, పీఆర్ ఏఇ భిక్షపతి, మాజీ ఎంపీపీ మెహరు నీసా పతేమహ్మద్, నాగార్జున, రాజు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ సిబ్బందికి దుప్పట్లు జ్యూట్ బ్యాగులు, క్యాలెండర్‌లు పంపిణీ

**పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత**

**భూక్య దేవ్ సింగ్, సర్పంచ్ బండారి నిర్మల**

*ములుగు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*

ములుగు మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ బండారి నిర్మల హరినాథం అధ్యక్షతన సోమవారం మున్సిపల్ కమీషనర్ (విఆర్ఎస్) భూక్య దేవ్ సింగ్ సిబ్బందికి దుప్పట్లు, జ్యూట్ బ్యాగులు, 2023 క్యాలెండర్‌లను పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సుమారు 100 మందికి దుప్పట్లు, క్యాలెండర్‌లు, జ్యూట్ బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. విపరీతమైన చలి ఉన్నందున పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు సాగర్, సేవాలాల్ సేన నాయకులు పోరిక రాహుల్ నాయక్, బాదావత్ రాజ్ కుమార్, కుమార్ పాడియా, పోరిక కిశోర్, బాలునాయక్, క్రాంతి, సారయ్య, స్వరావు, రాజు, శంకర్, కుమార్, సాంబయ్య, లలిత గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పేదలకు అండగా కేసిఆర్ పాలన

**-కోదండపాణి మృతి బాధకరమైనది**

**-ఆ కుటుంబానికి అండగా నిలబడతాం**

**-లైబ్రేరియన్‌గా భార్యకు ఉద్యోగం**

**-సీఎం సహాయనిధి అందించడానికి కృషి**

**-గ్రంధాలయం నిర్వహణకు కొత్తగా భవనం కోసం భూమి కేటాయింపు**

**-దిన కర్మకు బియ్యం, ఆర్థికసహాయం**

**-జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవిందనాయక్ వెల్లడి**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

పేద ప్రజలకు అండగా కేసిఆర్ పాలన ఉంటుందని జిల్లా గ్రందాలయ చైర్మన్ గోవిందనాయక్ అన్నారు. తాడ్వాయికు చెందిన అలెం కోదండపాణి ఆకస్మిక మృతిచెందాడు. టిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కోదండపాణి కుటుంబాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గోవిందనాయక్ మాట్లాడుతూ .. తాడ్వాయి లైబ్రేరియన్‌గా చాలా కాలం నుండి పనిచేశారు. పేద కుటుంబంలో ఉండి కుటుంబాన్ని పోషిస్తూ జీవనాన్ని వెల్లదీసేది. పలు దఫాలుగా కోదండపాణి సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చేదన్నారు. అనారోగ్యానికి గురై మృతిచెందడం బాధకరమని అన్నారు. ఆ కుటుంబానికి అండగా నిలబడతామని తెలిపారు. కోదండపాణి చేసే లైబ్రేరియన్ ఉద్యోగం అతని భార్యకు ఇప్పించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. దినకర్మ అనంతరం భార్య వెళ్ళి విధులు నిర్వహించుకోవచ్చునని అన్నారు. అంతేకాకుండా సీఎం సహాయ నిధి అందించుటకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. గ్రంధాలయ నిర్వహణకు కొత్తభవనం కోసం భూమి కేటాయించాల్సిందిగా తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్‌ను కోరినామన్నారు. అందుకు కావాల్సిన మూడు కుంటల భూమిని కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దినకర్మకు బియ్యం, ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దండుగల మల్లయ్య, కో.ఆప్షన్‌మెంబర్ దిలావర్‌ఖాన్, మేడారం చైర్మన్ కొర్నిబెల్లి శివయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలుసం పురుషోత్తం, సిద్ధబోయిన వసంతరావు, గంగారం సర్పంచ్ గొరబోయిన నాగేశ్వరరావు, యాలం విక్రం, తల్లూరి లక్ష్మయ్య, సీనియర్ నాయకులు వర్సు సమ్మయ్య, మల్లేల నాగేశ్వరరావు, గద్దెల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రగతికి పెద్దపీట

**పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా పనులు**

**-ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తా**

**-పేద కుటుంబాలకు దుప్పట్లు, బియ్యం పంపిణీ**

**-కాంగ్రెస్ పార్టీనే అండగా ఉంటుంది**

**-ములుగు ఎమ్మెల్యే సీతక్క వెల్లడి**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తామని అందుకోసం అహర్నిశలు పనిచేస్తున్నట్లు ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని తాడ్వాయి, నర్సింగాపురం, నార్లాపురం, పసరా, వెంగళాపురం, మేడారం, మంగపేట, ఏరియాలలో పర్యటించారు. సుడిగాలి పర్యటన చేస్తూ పేదలను కలుస్తున్నారు. నార్లాపురంలో 92 కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. తాడ్వాయిలో కోదండపాణి కుటుంబసభ్యులను పరామర్శించారు. తప్పకుండా ఆదుకుంటామని, అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. పేదల కోసం తాను ఎంతో కృషి చేస్తున్నానని పేదల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరిస్తామని అన్నారు. పేదల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పొలి సంపత్, పాక సాంబయ్య, పాక రాజేందర్, తాడ్వాయి సర్పంచ్ ఇర్పా సునీల్‌దొర, ఎం.డి.ముజాఫర్ హుస్సేన్, అలెం సాంబయ్య, భూపతి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.





**ములుగు వార్త**

# ఏఐఎఫ్‌టిఓ విద్యా సదస్సుకు వాంకుడోత్ జ్యోతి

*ములుగు, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



హైదరాబాద్ నగరంలో ఈ నెల 27, 28 తేదీలలో ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టీచర్ ఆర్గనైజేషన్ (ఏఐఎఫ్‌టిఓ) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా సదస్సుకు తెలంగాణ పీఆర్టీయు ములుగు జిల్లా అధ్యక్షురాలు వాంకుడోతు జ్యోతి కి ఆహ్వానించారు. ఈ విద్యా సదస్సులో వర్తమాన సమాజంలో పాఠశాలలు మరియు విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో జ్యోతి టీచర్ పాల్గొనడానికి ఆహ్వానం లభించినందుకు తెలంగాణ పీఆర్టీయు రాష్ట్ర కార్యవర్గం తో పాటు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి తాడిచర్ల రవి మరియు కమిటీ సభ్యులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# రిజిస్ట్రేషన్ నంబర్‌లేకుండా వాహనాలు నడిపితే చర్యలుతప్పవు

*జఫర్‌గడ్, డిసెంబరు26 ప్రభాతవార్త :*



మండల పరిధిలో ఎక్కడా కూడా వాహనాలపై నంబర్‌లేకుండా నడిపితే వాహనదారుడిపై చీటింగ్ కేసులను నమోదు చేస్తామని జఫర్‌గడ్ ఎస్ఐ బి.మాధవ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలపరిధిలో నిబంధనలను అతిక్రమించే వాహన దారులను కట్టడి చేయడంతోపాటు చోరీ వాహనాలను గుర్తించడంలో భాగంగా జనవరి మొదటి తేదీ నుంచి నంబర్ లేకుండా వాహనం నడిపే వాహన దారులపై చీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని హెచ్చరించారు. అంతేగాకుండా ముఖ్యంగా వాహన దారులు తమ వాహనాలను రవాణా శాఖ రిజిస్ట్రేషన్ నంబర్ కేటాయించిన కూడా వాహనదారులు తమ వాహనాలపై రిజిస్ట్రేషన్ నంబర్‌ను ఏర్పాటు చేసుకోకుండా వాహనం నడిపిన అలాంటి వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తాటిచెట్టుపై నుంచి పడి వ్యక్తికి తీవ్రగాయాలు

*రఘునాథపల్లి, డిసెంబరు26 ప్రభాతవార్త :*

మండలంలోని బానాజీపేట గ్రామానికిచెందిన గైని పరమేష్ అనే కల్లుగీత కార్మికుడు రోజువారి వృత్తిలో భాగంగా సోమవారం తాటిచెట్టు ఎక్కి కల్లుతీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తల, నడుము, కాళ్లుచేతులకు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానిక గీతకార్మికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని పరమేష్‌ను చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య ఆస్పత్రికి వెళ్లి పరమేష్‌ను పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు సూచించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గైని పరమేష్‌కు మెరుగైన వైద్యం అందించి తక్షణమే కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# ప్రజా పోరాటాల పార్టీ సీపీఐ

◆ గ్రామాల్లో భూములు పంచిన ఘనత సీపీఐదే ◆ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి ◆ ఘనంగా సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
దేశంలో త్యాగాల పునాదులపై ఏర్పడి, ప్రజా పోరాటాలే ఊపిరిగా ముందుకు సాగుతున్న పార్టీ సీపీఐ అని పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక వెయ్యి స్థంబాల దేవాలయం నుండి పబ్లిక్ గార్డెన్ వరకు నిర్వహించిన ఈ ప్రదర్శనలో వందల మంది సిపిఐ కార్యకర్తలు ఎర్ర చొక్కాలు, మహిళా కార్యకర్తలు ఎర్ర చీరలు ధరించి పాల్గొన్నారు. అనంతరం పబ్లిక్‌గార్డెన్ వద్ద జరిగిన సభలో చాడ వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు సిపిఐ నిర్వహిస్తున్నదని అన్నారు. దున్నేవాడికే భూమి అన్న నినాదంతో తెలంగాణలో గ్రామ గ్రామాన భూములు పంచిన ఘనత సీపీఐదేనని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పదిలక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. పేదల జీవితాలలో వెలుగులు నింపేందుకు చట్ట సభలలో, బయట పోరాడుతున్న పార్టీ సీపీఐ అన్నారు. కూడు, గూడు, గుడ్డ కల్పించాల్సిన ప్రభుత్వాలు ఆ బాధ్యతను విస్మరించినందునే పేదలకు 60 గజాల స్థలం కోసం భూ పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు. డబుల్‌బెడ్రూంలు, ఇందిరమ్మ ఇండ్లు పేదలకు అందలేదని, అందుకే ఎర్ర జెండా నీడన ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా జీవో 58 ప్రకారం పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, పింఛన్లు, అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత పేదల జీవితాలు సంక్షోభంలో పడ్డాయని, మోడి ప్రభుత్వం కార్పొరేట్‌లకు దేశ సంపదను అప్పగిస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్య ముసుగులో అణిచివేత కొనసాగుతున్నదని అన్నారు. అందుకే ఎర్ర జెండా ఆధ్వర్యంలో భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ముందుకు సాగాలని కోరారు. ఈ సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, ఆదరి శ్రీనివాస్, ఉట్కూరు రాములు మండ సదాలోక్ష్మి, దుప్పటి సాంబయ్య, కొట్టెపాక రవి, మాలోతు శంకర్, కే.వెంకటరమణ, రాజ్‌కుమార్, వేల్పుల ప్రసన్న, స్వరూప, దీనా, జ్యోతి పాల్గొన్నారు.







## ప్రైవేటు అధ్యాపకుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ప్రైవేటు అధ్యాపకుని కుటుంబానికి చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించిన భౌతికశాస్త్ర ప్రైవేటు అధ్యాపకులు తంగెళ్ల రాజు కుటుంబానికి ప్రైవేటు అధ్యాపకుల సంఘ బాధ్యులు డాక్టర్ తిరునహరి శేషు వెంకట్‌నారాయణ ఏడు వేల రూపాయల ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ప్రైవేటు అధ్యాపకులను ఆధుకోవడానికి యాజమాన్యం వైపు నుండి కానీ ప్రభుత్వం వైపు నుండి గాని ఎలాంటి రక్షణ చర్యలు లేకపోవడం వలన చాలీ చాలని జీతాలతో పని చేస్తున్న ప్రైవుటు అధ్యాకులు తీవ్రంగా నష్టపోతున్నారని అభిప్రాయపడినారు. కరోనా లాంటి కష్ట సమయంలో కూడా ప్రభుత్వం కానీ యాజమాన్యాలు కానీ ప్రైవేటు అధ్యాపకులను ఆదుకోలేదని వాపోయారు. ప్రైవేటు అధ్యాపకులను సంఘ తరుపున ఆదుకోవడానికి ఒక భవిష్య నిధిని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు అధ్యాపకులు లింగమూర్తి, రాజేందర్‌రెడ్డి, రాజు, సదానందం, నాగరాజు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పట్ల వివక్ష బిజెపి డీఎన్ఏలోనే ఉంది

**- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
పార్లమెంట్ సాక్షిగా పొందుపరిచిన విభజన హామీలను అపహాస్యం చేస్తూ రాజ్యసభలో కాజీపేటలో రైల్వే కోచ్ పరిశ్రమ ఏర్పగు చేయమని తెగేసి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం మోడి మొండి వైఖరికి నిరసనగా కాజీపేట చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని కేంద్ర బిజెపి ప్రభుత్వం మొండి వైఖరిని ఖండించి, అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ధాల నుండి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈనాడు బిజెపి ప్రభుత్వం కాజీపేట ప్రజల కలను కలగానే మిగిల్చిందని ఆయన కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలపై మండిపడ్డారు. 1980 అప్పటి ప్రధాని, పీవీ నరసింహారావు కాజీపేటకు ఫ్యాక్టరీని మంజూరు చేస్తే అప్పుడు అయోధ్యపురం మడికొండ పరిసర ప్రాంతాల్లో స్థల సేకరణ కూడా ప్రతిపాధనలు చేశారు. కానీ అప్పుడు పంజాబ్ అల్లర్లను తగ్గించడానికి డొంగో వాలా ఒప్పదం ప్రకారం కాజీపేటకు మంజైరైన ఫ్యాక్టరీని పంజాబ్‌కు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తరళించిందని ఆయన అన్నారు. అప్పుడు స్థానికంగా అనేక ఉద్యమాలు జరిగాయి. ఇటీవల కోట్ ఫ్యాక్టరీ సాధన పోరాట సమితి పేరుతో కూడా దభాబ్ధ కాలంగా దశల వారిగా అనేక ఉద్యమాలు జరుగుతున్నాయి. కానీ ఇప్పటి వరకు కోచ్ ఫ్యాక్టరీ రాలేదన్నారు. కోచ్ ఫ్యాక్తరీని మరిపించడానికి పివోహెచ్ వేగన్ పరిశ్రమ పేర్లతో చిన్న చిన్న పరిశ్రమలు మంజూరు చేశారు. అది కూడా రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇస్తేనే షెడ్లను ఏర్పాటు చేస్తామని నిబంధన పెట్టారు. 160 ఎకరాల భూమి స్థలం సేకరించి ఇచ్చిన కూడా రైల్వే శాఖ సాకులు చెబుతూ వాయిదా వేస్తూ వస్తుందని చీఫ్‌విప్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం మా తెలంగాణకు ప్రయోజనం చేకూర్చే ఒక్కటంటే ఒక్క విభజన హామీని బిజెపి కేంద్ర ప్రభుత్వం నెరవేర్చకపోగా రాష్ట్ర బిజెపి నాయకత్వంలో అవగాహన రహిత్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై బురజల్లే ప్రయత్నం చేయడం వారి దిగజారుడు తనానికి అద్దం పడుతోందని ఆయన అన్నారు. మా తెలంగాణ బిజెపి నాయకత్వానికి విభజన హామీలపై ఎంత మాత్రం అవగాహన ఉన్న ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం, బయ్యారం, ఉక్కు పరిశ్రమలను, కాజీపేట కోట్ ఫ్యాక్టరీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదో సమాధానం చెప్పాలని ఆయన కోరారు. రాజ్యసభలో వారి కేంద్ర మంత్రి తెలంగాణలో కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని లిఖిత పూరవ్క సమాధానం ఇస్తే... స్థానిక బిజెపి నాయకులేమో రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించడం లేదని ప్రచారం చేయడం బిజెపి ద్వంద దొంగ వైఖరిని బహిర్గతం చేస్తుందని తెలంగాణ ప్రజలకు తెలుసుకొని స్థానిక బిజెపి నాయకులకు చురకలు అంటించారు. అభివృద్ధి సంక్షేమం అని మేమంటుంటే బిజెపి పార్టీల అల్లర్లు, గొడవలు, చిచ్చులను సృష్టించాలని చూడడం అత్యంత దౌర్భగ్యమైన చర్యని ఆయన అన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాజీపేట ప్రాంత ప్రయోజనమైన కోచ్ ఫ్యాక్టరీ సాధన కోసం మేము సైతం పలువురు యువకులు భారత రాష్ట్ర సమితిలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజుయాదవ్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నార్లగిరి రమేష్, కాజీపేట రైల్వే కోచ్ సాధన సమితి నుండి పలువురు సభ్యులు, పలువురు కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సిఐటియు రాష్ట్ర కార్యదర్శిగా రాగుల రమేష్

**-హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

**-అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్ర కార్యవర్గంలోకి**

చిట్యాల, డిసెంబర్ 26, ప్రభాతవార్త
సిఐటియు రాష్ట్ర కార్యదర్శిగా మండలకేంద్రానికి చెందిన రాగుల రమేష్ ఎన్నికయ్యారు. రమేష్ హన్మకొండ జిల్లాలో ఎస్ఎఫ్ఐ నుండి ప్రాతినిధ్యం వహించి అంచలంచెలుగా ఎదుగుతూ కార్యవర్గంలో చోటు దక్కడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 21 నుండి 23వరకు సిద్ధిపేట జిల్లాలో సిఐటియు రాష్ట్ర మహసభలు జరిగాయి. అనంతరం సిఐటియు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. హన్మకొండ జిల్లాకు అత్యంత ప్రాతినిధ్యం వహించిన రాష్ట్ర కమిటీ చోటు కల్పించారు. రాష్ట్ర కార్యదర్శిగా రాగుల రమేష్‌ను ఎన్నుకోవడం పట్ల మండల ప్రజలు ఆనందాల్లో తేఇయాడారు. మండలకేంద్రానికి చెందిన రమేష్ పదవ తరగతి వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించారు. ఉన్నత చదువుల కోసం ఉమ్మడి జిల్లాకేంద్రానికి వెళ్లారు. అక్కడ విద్యను అభ్యసిస్తూ, ఎస్ఎఫ్ఐలో ప్రాతినిధ్యం వహిస్తూ విద్యార్తుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారు. అనంతరం కార్మికుల సమస్యలపై దృష్టి మళ్లించిన రమేష్ అనేక రూపాలలో ఉద్యమాలు చేస్తూ కార్మికులకు అండగా నిలిచారు. ఎక్కడ సమస్య ఉత్పన్నమైన అక్కడికి చేరుకుని సమస్యలను పరిష్కరించడంతో రమేష్‌కు ఎంతో ప్రావీణ్యత ఉందన్నారు. సమస్యల పరిష్కారం కోసం రమేష్ చేసిన నిరంతర పోరాట ఫలితంగా రాష్ట్ర కమిటీలో అతనికి ప్రాతినిధ్యం కల్పించినట్లు సిఐటియు రాష్ట్ర నాయకులు తెలిపారు. తన నియమాకానికి కృషి చేసిన రాష్ట్ర కార్యవర్గానికి రమేష్ ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా గురుగోవింద్‌సింగ్‌జి మహరాజ్ జయంతి ఉత్సవాలు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
గురుగోబింద్‌సింగ్‌జి మహారాజ్ 355 వ జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిసెంబర్ 22 నుండి 29 వరకు గురుద్వారా ప్రభందక్ కమిటీ గురునానక్‌నగర్ హనుమకొండ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నారు. గురుద్వారా ప్రబంధక్ కమిటీ హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జయంతి ఉత్సవాలకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా గురుద్వారా ప్రభంధక్ కమిటీ, సభ్యులు సర్దార్ మమేందం సింగ్, సర్దార్ జస్విందర్‌సింగ్, ఆహ్వాన పత్రికలను నాయిని రాజేందర్‌రెడ్డికి జయంతి ఉత్సవాలకు ఆహ్వానించారు.



# నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రజలు సద్వినియోగం చేపుకోవాలి

## ప్రజలకు అందుబాటులో ఎనుమాముల పోలీస్ స్టేషన్

## మామునూర్ ఎ.సి.పి ఎ.నరేశ్ కుమార్



**వరంగల్ క్రైం ప్రభాతవార్త డిసెంబర్ 26:** మామునూర్ డివిజన్ పరిదిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎనుమాముల పోలీస్ స్టేషన్‌ను ప్రజలు సద్వినియోగం చేపుకోవాలని మామునూర్ ఎ.సి.పి ఎ.నరేశ్ కుమార్ అన్నారు. ఎనుమాముల పతిధిలోని ప్రజలకు సమస్యల పరిష్కారానికి గతంలో ఉన్న పోలీస్ స్టేషన్లు దూరంగా ఉండేవని అప్పటి పోలీస్ కమీషనర్, డా.తరుణ్ జోషి, స్థానిక ఎమ్మెల్యే, మినిష్టర్ చొరవతో పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయ్యిందని ఎనుమాముల పోలీస్ స్టేషన్లో ఒక సభ్ ఇన్స్‌పెక్టర్, ఇద్దరు ఎస్సైలు, ముగ్గురు ఏ.ఎస్.ఐ లు ఐదుగురు హెడ్ కానిస్టేబుల్స్ 8 మంది కానిస్టేబుల్లు విధులు నిర్వహిస్తారని అన్నారు. ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలు రెడ్డిపాలెం, కారల్‌మార్క్స్ నగర్, ఏనుమాముల, ఎన్టీఆర్ నగర్, సుందరయ్య నగర్, బాలాజీ నగర్, గణేష్ నగర్, ఎస్సార్ నగర్ మణికంఠ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, సాయిగణపతి, లక్ష్మీగణపతి కాలనీ, ఏనుమాముల మార్కెట్, పైడిపల్లి, ఆరేపల్లి, కొత్తపేట్ లు ఉన్నాయని తెలిపారు. జనాభా విస్తీర్ణం పెరగడంతో లా అండ్ ఆర్డర్ కు కష్టంగా ఉంటుందని నూతనంగా ఏర్పాటు చేసిన ఏనుమాముల పోలీస్ స్టెషన్ తో ప్రజలకు సత్వరమే న్యాయం చేయడం సులభతరమని అన్నారు.

**నియమాలు పాటించాలి:**

ప్రజలు వాహనాలు నడిపే క్రమంలో ట్రిపల్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్లు లేకుండా, సరైన ధృవ పత్రాలు లేకుండా నడపరాదని, మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే తల్లిదండ్రులకు. లేదా వాహన దారులకు జరిమాన విదిస్థామని, వాహనాల నంబర్ ప్లేట్లు సక్రమంగా ఉండేలా, ఆర్.టి.వో నియమాలకు అనుగునంగా ఉండేలా చూసుకోవాలని హెచ్చరించారు. స్థానిక ప్రజలు పోలీస్ స్టేషన్ పరిదిలో ఎలాంటి అసాంఘుక కార్యకలాపాలు తమ దృష్టికి వస్తే 100కు డయల్ చేయాలని లేదా స్థానిక సోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడుతాయని అన్నారు. స్థానిక కాలనీల్లో ప్రజా సంఘాలు,సామాజిక వేత్తలు సిసి కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని అపరిచిత వ్యక్తులు సంచరించినట్లు అనిపిస్తే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిత్య పోలీస్ స్టేషన్ పరిదిలో కాటన్ సర్చ్, తనికీలు నిర్వ హిస్తామని, డ్రంక్ అండ్ డ్రైవన లాంటి ప్రత్యేకంగా చేపడుతామని తెలిపారు.




# చాతదా శ్రీ వైష్ణవ కార్యవర్గ సమావేశం

**ఖిల్లా వరంగల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని రంగశాయిపేటలోని సాయినగర్ కాలనీలో సోమవారం చాతదా శ్రీ వైష్ణవ కార్యవర్గ సమావేశం రామానుజం జగదీశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా దాస్యం రంగనాథ్ స్వామి, దాస్యం శ్రీనివాస్ స్వామి, వరాయోగుల శ్రీనివాస స్వామి, మెట్టుపల్లి శ్రీనివాస్, నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాన్ని ఆర్థిక బలోపేతం చేయాలని బంధు సేవలో మందుంటామని, సంఘ కులస్తులకు, వరంగల్‌లో కమ్యూనిటీ హాలు నిర్మాణం ఎమ్మెల్యే, కార్పోరేటర్ సహకారంతో కృషి చేస్తామన్నారు. ఆలయంలో మన కులస్తులకు దూప దీప నైవేద్య అర్చకులుగా మొదటి ప్రాధాన్యత కల్పించాలని, వైష్ణవ ఆధ్యాత్మిక ప్రచారంలో వైష్ణవులు ముందున్నారని చెప్పారు. వైష్ణవులు అందరూ ఏకతాటిపై ఉండి కలిసిమెలిసి రాష్ట్ర ప్రభుత్వ సదుపాయాలను కుల బంధువులకు అందచేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చందర్, జగన్నాధం, వేణుస్వామి, సత్యం, నీరజ, ప్రభావతి, స్రవంతి గిరిధర్, దాస్యం రవికుమార్, వెంకటయ్య, అరుణ్ కృష్ణ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కృష్ణ స్వామి, వేణుగోపాల స్వామి, శిరీష, కుల బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సంఘ కమిటీల్లో సభ్యత్వం అవసరం

## రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేశం

**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 26:** భవన నిర్మాణ రంగాల్లో పనిచేసే ప్రతి కార్మికుడు సంబంధిత కార్మిక సండఘాల్లో సభ్యత్వం ఉండాలని బి.ఎన్.ఆర్.కె.ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేశం అన్నారు. బి.ఎన్.ఆర్.కె.ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎండి.సాధిక్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేపిన సమావేశానికి ఆయన ముఖ్య అతతిదిగా పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ నిర్మాన రంగాల్లో పనులు చేస్తున్న కార్మికులు సంఘాల సభ్యత్వాలు, లేబరన కార్డులు ఉన్నప్పుడు ప్రమాదాలు జరిగిప్పుడు ప్రభుత్వాల నుండి ఆర్థిక సహాయాలు పొందవచ్చని అన్నారు. ఇతర కార్మిక సమస్యలు సంక్షేమ పథకాలు పోందే క్రమంలో సంఘాలు అవసరం ఉంటుందని, బాదిత కార్మికులకు న్యాయం జరిగే వరకు సంఘాలు తోడుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు మినుగు రవి, సిరికొండ బిక్షపతి, టౌన్ అధ్యక్షుడు ప్లవబర్ జిల్లా అధ్యక్షుడు కొక్కుల కొండయ్య, కొప్పుల కృష్ణ, తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# క్రీస్తుజననం ప్రపంచానికి మార్గదర్శకం

## సిలువేరు డేవిడ్



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త** క్రిస్మస్ పండుగను ప్రపంచ వ్యాప్తంగా ఏసుక్రీస్తు జన్మదినంగా ఆచరిస్తారని సిలువేరు డేవిడ్ అన్నారు. గ్రేటర్ వరంగల్ మహానగరం ప్రతాప్ నగర్‌లోని ది ఇండియన్ పెంథకోస్థల్ వరంగల్ సెంట్రల్ చర్చ్ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చ్ పాస్టర్ జివై ప్రభాకర్, సెక్రటరీ ఎస్ డేవిడ్ ప్రత్యేక ప్రార్థనలునిర్వహించిన అనంతరం సంఘం సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళి అనుసరించి ఇతరుల పట్ల ప్రేమ, దయ, జాలి, కరుణ, క్షమాపణ, సహనం, త్యాగం కలిగి ఉండాలని వారు ప్రభోధించారు. అనంతరం కేక్ కట్‌చేసి నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి నైజీరియన్ వాసి సాంసంగ్, కమిటీ చర్చ్ సంఘ పెద్దలు, బిలిగర్స్ క్రిస్మస్ వరంగల్, తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే లక్ష్యంగా ఫౌండర్ తీగల సుభ

## -క్రిస్మస్‌కు దుప్పట్లు, స్వెటర్స్ పంపిణీ



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 26, ప్రభాతవార్త** గ్రేటర్ మహానగరం ములుగు రోడ్డు పెద్దమ్మగడ్డలోని కమ్యూనిటీహాల్‌లో స్వయం కృషి మహిళ సొసైటీ ఫౌండర్ తీగల సుభ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నిరుపేద వృద్ధులకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేసి ఫౌండర్ తీగల సుభ తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ఆచరణీయమని శాంతి ప్రబోధాలు అందరూ పాటించాల్సిన అవసరం ఉందని తెలుపుతూ గత కొన్ని సంవత్సరాలుగా స్వయం కృషి మహిళ సొసైటీ నెలకొల్పి ఫౌండేషన్‌గా అనాధ పిల్లలకు, నిరుపేద వృద్ధులకు చేయూతనిస్తూ తమకు తోచిన ఆర్థిక సహాయం అందిస్తున్నామని ఆమె తెలిపారు. అనంతరం వృద్ధులకు భోజనం ఏర్పాటు చేసి స్వయంగా ఫౌండర్ తీగల సుభ వారికి వడ్డించడం జరిగింది. అందుకు స్థానికులు ఫౌండర్ తీగల సుభకు కృతజ్ఞతలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోస్థానిక పెద్దలు, పల్లె సృజన, ఇనుముల అనిత, తీగల భాగ్యమ్మ, గురుదక్షిణ స్వచ్ఛంద సేవా సమితి ధనలక్ష్మి, కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్** గ్రేటర్ వరంగల్ మహానగరంలోని ములుగు రోడ్డు శివారు126 సర్వే నెంబర్ గల నిమ్మాయ చెరువు గుడిసెలలో వరంగల్ మండల కార్యదర్శి కామ్రేడ్ బుస్సా రవీందర్ అధ్యక్షతన జరిగిన భారత కమ్యూనిస్ట్ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి మేకల రవి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత పేద ప్రజల సమస్యల పరిష్కారమే తమ సిద్ధాంతంగా ధైర్యముతో విరులుగా ముందుకు సాగుతున్న ఏకైక పార్టీ సీపీఐ పార్టీ అని 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో ఏర్పాటయిన భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ దేశ స్వాతంత్ర ఉద్యమం నుండి సంక్షేమ పథకాలు ఇలా అనేక భారత దేశంలో మారిన పరిణామాల క్రమంలో అనేక ఒడిదొడుకులను చూసి అనేక విజయాలను సాధించి త్యాగాల చరిత్రను సొంతం చేసుకున్న పార్టీ సీపీఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి ఎస్‌కే బాషుమియా, వరంగల్ మండల పార్టీ సహాయ కార్యదర్శి గుండె భద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, మండల నాయకులు జన్ను రవి, హన్మకొండ జిల్లా నాయకులు కండె నర్సయ్య, మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి రహేళ్ల, భూజుగుండ్ల రమేష్, పరికిరాల రమేష్, ఎల్. దస్రు, మహిళ సమాఖ్య వరంగల్ మండల కార్యదర్శి బచ్చల స్వప్న, బీసీ సంఘాల కార్యదర్శి వలబోజు వెంకన్న, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ అంజాద్, సీపీఐ కార్యకర్తలు, కుమార్, మార్కండేయ, ప్రసాద్ లడ్డు షారుక్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన తూర్పు ఎమ్మెల్యే



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 26, ప్రభాతవార్త** శీతాకాల విడిదికోసం తెలంగాణకు విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును సీఎం కేసీఆర్ అధ్యక్షతన వారికి పుష్పగుచ్ఛాలుఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# మహిళల సాధికారతే లక్ష్యంగా సీఎం కేసీఆర్

**- శిక్షణ తీసుకున్న మహిళలు ఆర్థికంగా ఎదగేలా చేయడం నాబాధనయత**

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

***పాలకుర్తి, డిసెంబరు26 (ప్రభాతవార్త) :***

మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీనిధి సహకారంతో రాష్ట్రంలో మొదటిసారిగా నియోజకవర్గంలో 3వేల మంది మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ తరగతుల కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పంచాయతీరాజన శాక కార్యదర్శి సందీప్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జడ్పీచైర్మన్ పి.ఎ ంపత్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వచ్చాకనే మహిళలకు ఎంతో ప్రాధాన్యత వచ్చిందన్నారు. 40ఏళ్లలో ఎవరూ చేయని అభివృద్ధి సీఎం కేసీఆర్ చేసినట్లు చెప్పారు. ఎన్‌టీ రామా రావు సీఎంగా ఉన్నప్పుడు డ్వాక్రా మహిళల సంఘాలు ఏర్పడ్డాయని, తెలంగాణ రాకముందు మహిళలకు 4వేల కోట్ల రూపాయల రుణాలు వచ్చేవి ఇప్పుడు 18వేల కోట్ల రూపాయల రుణాలు ఇస్తున్నామన్నారు. మహిళలకు చైతన్యం వచ్చిందని, సంఘాలు ఇంకా బాగా అభివృద్ధి కావాలన్నారు. సంగెం మండలంలో టెక్స్‌టైల్ పార్క్‌కు పదివేల మంది అవసరమని, కొడకండ్లలో మినీ టెక్స్‌టైలన పార్క్ వస్తుందన్నారు. వీటివల్ల మహిళలకు ఉపాధి, ఉద్యోగం లభిస్తుందన్నారు. పేదలకోసం ఎన్‌టీఆర్ పథకాలుపెడితే సీఎం కేసీఆర్ వారి సంక్షేమంకోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. స్కీం న్యాట్ర 200కోట్ల రూపాయలు బట్టలు కుట్టడంకోసం ఖర్చుచేస్తుండగా అందులో 40కోట్ల రూపాయలు కుట్టు కూలీలకోసం ఖర్చుచేస్తుందన్నారు. మహిళలు సాహసం చేస్తే అనేకరంగాల్లో రాణిస్తారని, మహిళా మణులు ఆర్థికంగా ఎదగడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయిస్తున్నామన్నారు. కుట్టు మిషన్ వచ్చిన వారికి చాలాపని ఉందని, వీరిని వ్యాపార వేత్తలు చేయడం లక్ష్యంగా 30రోజుల శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, డీసీసీబీ వైస్‌చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీలు నల్లనాగిరెడ్డి, సావిత్రి, జ్యోతి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, భార్గవి పాలకురినత సర్పంచ్ వి.యాకాంతరావు, జిల్లామహిళా సమాఖ్య అధ్యక్షురాలు జి.సుధా, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఐకేపీ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.





## ప్రజల పక్షాన పోరాడేది సీపీఐ నే..

***జఫర్‌గడ్, డిసెంబరు26 (ప్రభాతవార్త) :***

ప్రజాసమస్యల కోసం ఉద్యమించేది సీపీఐ పార్టీ అని భారతకమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి అన్నారు. సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఊరూరా ఎర్రజెండాలు ఎగురవేశారు. ఈసందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ 98సంవత్సరాలుగా ఆనాడు స్వాతంత్ర్యంకోసం భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం తెలంగాణరైతాంగ సాయుధ పోరాటం చేసి 10లక్షల ఎకరాల భూమి పంచినా చరిత్ర సీపీఐదేనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై అనేకభారాలు మోపి వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రజాసమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి రమేష్ పాల్గొని మాట్లాడగా, పెండ్యాల సమ్మయ్య జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కావటి యాదగిరి, నాయకులు తోట రమేష్, మండల సహాయ కార్యదర్శి రడపాక సత్తయ్య, మధు, బుచ్చయ్య, ముసలయ్య, వెంకటయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

**–రఘునాథపల్లిలో..:**

సీపీఐ పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని కోడూరు, గబ్బెట, బానాజీపేట, ఇబ్రహీంపురం, ఖిలాషాపురం, రఘునాథపల్లిలో ఘనంగా జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా రఘునాథపల్లిలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మడికంటి సోమయ్య, ముప్పిడి ఎల్లయ్య, చాడ ఎల్లయ్య, చిట్యాల ఉప్పలయ్య, జెనిగల అంజయ్య, గొరిగె సోమయ్య,బాల్నె ఉదయ్, పండుగ మల్లేశం, సురుగు రమేష్ పాల్గొన్నారు.



## పల్లెల్లో ప్రాణవాయువు పెంచేందుకే ప్రకృతి వనాలు

**-మంత్రి దయాకర్‌రావు**

***పాలకుర్తి, డిసెంబరు26 (ప్రభాతవార్త) :***

తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని పచ్చల హారంగా మార్చడానికి సీఎం కేసీఆర్



నాయకత్వంలో హరితహారం చేపట్టి పల్లెల్లో ప్రాణవాయువును పెంపొందించడానికి ప్రకృతి వనాలను అభివృద్ధి చేశారని పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని వావిలాల గ్రామంలోని పల్లెప్రకృతి వనాలను పరిరక్షిస్తున్న తీరును రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గ్రామీణా అభివృద్ధి సెక్రటరీ సందీప్ సుల్తానియాతో కలిసి పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. పల్లెప్రకృతి వనం మొత్తం తిరిగి చూశారు. ప్రకృతి వనంలో మొక్కలు పెరుగుతున్న తీరును, సంరక్షిస్తున్న విధానాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, గ్రామసర్పంచ్ గంటా పద్మ భాస్కర్, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**– బాధిత కుటుంబానికి మంత్రి దయాకర్‌రావు పరామర్శ..:**

మండలంలోని గోపాలపురం గ్రామ ఉపసర్పంచ్ కొన్న చిన్న రాంరెడ్డి తల్లి కొన్న లక్ష్మీ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. సోమవారం గోపాలపురంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



# రైతు సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం

**- నేటి రైతుసమస్యలపై మహాధర్నాను విజయవంతం చేయాలి**

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి**

***ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :***

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు కావస్తున్నా నేటికీ రైతుసమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు కావస్తున్నా నేటికీ రైతులకు లక్షరూపాయల రుణమాఫీ జరగలేదని, అదేవిధంగా ధరణి పోర్టల్ వల్ల నేటికి సుమారు 25లక్షల మంది రైతులకు పాస్‌పుసనతకాలు అందలేదని ఈ ధరణి వల్ల రైతుసమస్యలు విపరీతంగా పెరిగిపోయాయని, ధరణి పోర్టల్ రద్దుచేసి రైతులందరికి పాస్‌పుస్తకాలు ఇవ్వాలని ఆయన డిమాండ్‌చేశారు. రైతులకు సంబంధించి ఫసల్‌బీమా అమలు చేయాలని రైతుసమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇందుకుగాను ఈనెల 27న (మంగళవారం) రైతుసమస్యలపై ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ధర్నాకు జనగామ జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున రైతులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, సౌడరమేష్, పట్టణ అధ్యక్షులు వారణాసి పవన్‌శర్మ, భువనగిరి పార్లమెంట్ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ ఎస్సీసెల్ గ్రామ కమిటీ ఏర్పాటు

**-గుమ్మళ్లపల్లి గ్రామ అధ్యక్షునిగా తోకల మధు**



**కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ ఛైర్మన్ నాగరిగారి ప్రీతం, జిల్లా ఛైర్మన్ దండు రమేష్, నియోజకవర్గ ఇంచార్జ్ మంథని సత్యం, ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య ఆదేశాల మేరకు గుమ్మళ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా నియమించుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ సోమవారం తెలిపారు. అధ్యక్షునిగా తోకల మధు, ఉపాధ్యక్షునిగా బౌతు రవి కిషోర్, ప్రధాన కార్యదర్శిగా కొండేటి రాజయ్య, అధికార ప్రతినిధిగా మంతెన రాములు, కోశాధికారిగా దాసరి పెద్ద రాజయ్య, కార్యదర్శిగా కొలుగురి రమేష్, గౌరవ అధ్యక్షునిగా కొలుగురి దుర్గయ్య, కార్యవర్గ సభ్యులుగా కొలుగురి సది, రమేష్, తిరుపతి, శ్రావణ్, వెంకటేష్, దిలీపన, బాపులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య,మహిళా విభాగం మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి -రమేష్, డిసిసి ప్రధాన కార్య దర్శి కుంభం స్వప్న, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, గుమ్మళ్లపల్లి సర్పంచ్ కంకణాల లత-బక్కిరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్‌కు సామ బాలచందర్ విరాళం



**కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లికి చెందిన వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు సామ బాలచందర్ అనాథలకు సేవ చేయాలనే ధృక్పథంతో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్‌కు రూ.2వేల విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు మెండ మల్లయ్య బాలచందర్‌కు మెమెంటోను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మల్లయ్య మాట్లాడుతూ..ఇలాంటి మంచి మనసున్న వారు దాతలు ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు. క్రమక్రమంగా దాతల విరాళాలతో అనాథలకు సేవ చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు దారం నగేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల మండల అధ్యక్షునిగా బొబ్బిలి రాజు గౌడ్



**మహముత్తారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

మహముత్తారం మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన దివ్యాంగ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన నీలాంబరం హాజరై బొబ్బిలి రాజు గౌడ్‌ను మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఉన్నుకున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా కొండపర్తి తిరుపతి, దామెరకుంట వెంకటేష్, ప్రచార కమిటీగా బందం పుల్లయ్య, కోశాధికారిగా రేగ రమేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రాంశెట్టి సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి సొన్నాయిలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాయకపోడ్ గ్రామ కమిటీ ఎన్నిక



**మహముత్తారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, ప్రచార కార్యదర్శి ఇనుముల సంతోష్, కల్నేని దేవేందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా తైనేని సారయ్య, ఉపాధ్యక్షునిగా మండపు మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు రాజేందర్, సహాయ కార్యదర్శిగా కల్నేని సమ్మయ్య, కోశాధికారిగా తైనేని సమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా కండెల ప్రశాంత్, సాంస్కృతిక కార్యదర్శిగా కల్నేని స్వామి, కార్యవర్గ సభ్యులుగా గాదె దేవేందర్, గాదె లస్మయ్య, గాదె రాములు, స్వామి, సమ్మయ్య, రాజయ్య, మంతా పోచయ్య, కూన దేవేందర్, నర్సయ్య, మల్లేష్, సురేష్, రమేష్, పిట్టల రాములులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

# ప్రతి మహిళా ఓ సమ్మక్క సారక్క కావాలే

**-అయ్యా బాంచెన్ బతుకులకు స్వస్తి చెప్పాలే.. -ఆడోళ్లు ఆలోచనపరులైతే అందరం బాగుపడ్తాం -బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్**



**పలిమెల, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

ప్రతి మహిళ ఓ సమ్మక్క సారక్క కావాలేనని, అయ్యా బాంచెన్ బతుకులకు స్వస్తి చెప్పాలని, ఆడోళ్లు ఆలోచనపరులైతే అందరం బాగుపడ్తాం అని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా చైతన్య సదస్సు మాసోత్సావాల్లో భాగంగా సోమవారం పలిమెల మండలకేంద్రంలో నిర్వహించిన సదస్సులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, బిఆర్ఎస్ మహిళా విభాగం మంథని నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, మండల అధ్యక్షురాళ్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మావోల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి

**-కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి**



**పలిమెల, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

మావోల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పలిమెల మండల కేంద్రంలో గల పలిమెల పోలీస్ స్టేషన్‌ని సందర్శించారు. డిఎస్పికి పుష్పగుచ్ఛంతో పలిమెల ఎస్ఐ అరుణ్ స్వాగతించారు. ఈసందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. తీవ్రవాద, మావోల ధృక్కోణంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహ పూర్వకంగా ఉండాలన్నారు. సమస్యలు తెలుసుకొని సత్వరమే పరిష్కారం చూపాలని తెలిపారు. అనంతరం స్టేషన్ ప్రాంగణంలో డిఎస్పి ఎస్ఐతో కలిసి మొక్కను నాటారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సిబ్బంది ఉన్నారు.

# మల్హార్‌లో ఘనంగా సిపిఐ ఆవిర్భావ వేడుకలు



**మల్హార్‌రావు, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు(సిపిఐ) 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలకేంద్రమైన తాడిచర్లలో మండల సిపిఐ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల కోసం నాటి నుండి నేటి వరకు పీడిత ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలిచిన పార్టీ సిపిఐ అని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పన్నాల కుమారస్వామి, కార్మికులు, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శరణుఘోషతో మారు మ్రోగిన అయ్యప్ప ఆలయం

◆ వైభవంగా మండల మహా పడిపూజ ◆ హాజరైన ఎంఎల్ఎ గండ్ర దంపతులు

**భూపాలపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

స్వామి శరణం అయ్యప్ప శరణం శరణుఘోష తో భూపాలపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్రూప అయ్యప్పస్వామి ఆలయం మారుమ్రోగింది. మండల మహాపడిపూజ కార్యక్రమంను పురస్కరించుకొని సోమవారం ఆలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ మండల మహాపడిపూజ కార్యక్రమంను ఆలయ ప్రధాన అర్చకులు కొదురుపాక కృష్ణమాచార్యులు, విష్ణుచార్యులు నిర్వహించగా ఎంఎల్ఎ దంపతులు అభిషేకం, పడిపూజ కార్యక్రమంను నిర్వహించారు. అయ్యప్ప మాలాధారణ వేసుకున్న స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరు కాగా శరణుఘోషతో సంబరాలు అంబరాన్ని అంటాయి. అనంతరం మహాపడిపూజకు హాజరైన భక్తులకు మహా అన్న దాన కార్యక్రమం నిర్వహించగా వేలాది మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆల య కమిటీ చైర్మన్ బండారి రమేష్, సభ్యులు లట్ట రాజబాబు, గూడురు నరేందర్‌రెడ్డి, ఆరెల్లి నరేందర్, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, కౌన్సిలర్ సజ్జనపు స్వామి పాల్గొన్నారు.



# పేదలకు అండగా ఎర్ర జండా

◆ ఘనంగా సీపీఐ ఆవిర్భావ వేడుకలు



**భూపాలపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటు నిర్వహిస్తూ అండగా నిలుస్తుందని సీపీఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో సీపీఐ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలో ర్యాలీ నిర్వహించి అమర వీరుల స్థూపం వద్ద అరుణ పతాకంను ఎగురవేసిన అనంతరం స్థానిక రావి నారాయణరెడ్డి భవన్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలోని 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర సీపీఐకి మాత్రమే దక్కుతుందని అన్నారు. అదే విధంగా దేశ వ్యాప్తంగా కార్మికులను ఏకం చేసి వారి హక్కుల కోసం పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంతో పాటు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఎంతో మంది అసువులు బాసారని గుర్తు చేశారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వం దేశ సంపదను కారు చౌకగా కార్పోరేట్ సంస్థలకు అమ్ముతుందని, ప్రభుత్వరంగ సంస్థలైన రైల్వేలు, బ్యాంకులు, ఇన్సురెన్స్, బొగ్గు బ్లాక్‌లు దేశ వనరులను యధేచ్ఛగా అమ్మకాలు చేస్తుందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోటపలుకుల రమేష్, క్యాతరాజు సతీష్, కొరిమి సుగుణ, నూకల చంద్రమౌళి, భూలక్ష్మి, సోక్కు ప్రవీణ్, కుడుదుల వెంకటేష్, కృష్ణమూర్తి, కోటిలింగం, ఆసీప్‌పాష, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఈనెల 29న ప్రవేటీకరణకు వ్యతిరేకంగా దీక్ష



**కోల్‌బెల్ట్, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 29న సింగరేణి వ్యాప్తంగా చేపట్టిన నిరసన దీక్షను విజయవంతం చేయాలని కోరుతూ భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆద్వర్యంలో సోమవారం నిరసన చేపట్టి పోస్టర్‌లను విడుదల చేశారు. కేటికే 1వ గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మాజీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, నాయకులు నల్లబెల్లి సదానందం, కొచ్చేర్ల రవికుమార్, వెంకటేశ్వర్లు, అన్నాడి మల్లారెడ్డి, గాండ్ల మొగిలి, గడిపె చక్రపాణి పాల్గొన్నారు. కేటికే 5వ గనిలో ఏబూసి ఆగయ్య, మెత్కుపల్లి సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, దేవర కొండ మదు, బికుమారస్వామి, రాయమల్లు పాల్గొన్నారు. కేటికే 6వ గనిలో కేంద్ర కమిటీ నాయకులు చల్ల జక్కిరెడ్డి, ఫిట్ సెక్రటరి బాషనపల్లి కుమారస్వామి, నాయకులు ఎనగంటి శంకర్‌రెడ్డి, వెంకట్రాజం, జూపాక శ్రీనివాస్, బాలయ్య, కనకయ్య, కుంబం సమ్మిరెడ్డి, శ్రీనివాస్, రాజేందర్, రాజీరు, అడుప అశోక్, శ్రీనివాస్, శ్రావన్‌కుమార్, కేఎల్‌పిలో నాయకులు తుమ్మేటి రఘోత్తంరెడ్డి, మంద సంపత్, రాంచందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణంకు రూ. 50 లక్షల విరాళం



**భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

భూపాలపల్లి మంజూర్‌నగర్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం రూ. 50 లక్షల విరాళంను గండ్ర భూపాల్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి, సాయి క్రిష్ణారెడ్డి తదితరులు ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులకు అందజేశారు. ఆలయ నిర్మాణం కోసం రూ. 25 లక్షలు, అలంకరణ కోసం రూ. 25 లక్షలను అందజేయనున్నట్లు ప్రకటించారు.

## ప్రజాదివస్‌లో వినతుల స్వీకరణ



**భూపాలపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం సమస్యలతో వచ్చిన 17 మంది భాధితుల నుండి ఎస్పీ సురేందర్‌రెడ్డి వినతులను స్వీకరించారు. భాధితుల సమస్యలపై స్పందించిన ఎస్పీ పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజల నుండి వచ్చిన సమస్యలపై విచారణ చేపట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలతో స్నేహంగా వ్యవహరిస్తూ అలాగే శాంతిభద్రతల పరిష్కారంలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని సూచించారు. సంఘ విద్రోహుల శక్తులు, అసాంఘీక కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు సమాచారం తెలియపరచాలని కోరారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**భూపాలపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి శంకుస్థాపన చేశారు. కేంద్ర ఔషద గిడ్డంగి, పేషంట్ అటెండెంట్ షేడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 100 పడకల ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించటం కోసం నిధులను విడుదల చేయటం జరుగుతుందని వెల్లడించారు. జిల్లాలోని ఆసుపత్రులలో మందుల కొనుగోలు కోసం 3.6 కోట్లను విడుదల చేశారని, కేంద్ర ఔషద గిడ్డంగుల నిర్మాణ పనులకు రూ. 37 లక్షలను విడుదల చేయటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్ బద్ది సమ్మయ్య, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్ పాల్గొన్నారు.

## సీఐటియు సమావేశాలను జయప్రదం చేయాలి

**కోల్‌బెల్ట్, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటియు) వర్కింగ్ కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని సీఐటియు భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఆవరణలో సోమవారం సమావేశాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ సీఐటియు వర్కింగ్ కమిటీ సమావేశాలు ఈనెల 28, 29 తేదీలలో కొత్తగూడెంలో నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ సమావేశాలకు కేంద్ర కమిటీ నాయకులు డిడిరామానందం, వాసుదేవ్ ఆచార్య, ఎంసాయిబాబు, మంద నరసింహారావు హాజరు అవుతున్నందున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో నాయకులు వెంకటేష్, రమేష్, శ్రీనివాస్, రాజు, సక్రు పాల్గొన్నారు.

## రామాలయం వంటగది నిర్మాణానికి విరాళం



**గణపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో నిర్మిస్తున్నటువంటి వంటగది ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు గ్రామస్థులు విరాళం అందజేశారు. మండలకేంద్రంకు చెంది న ఆర్టీసీ కండక్టర్ పోకల వాసవి కృష్ణమూర్తి తండ్రి పోకాల సోమలక్ష్మీ రాజయ్య జ్ఞాపకార్థం 10001, యంసాని రాజన్న 2116రూపాయల విరాళాన్ని అందజేశారు. పట్టాభిరామాలయ అభివృద్ధి పనులకు విరాళాలను అందజేసిన వారికి ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల గుండెచప్పుడు సిపిఐ

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*

ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారి పక్షాన ముందుండేది భారత కమ్యూనిస్టు పార్టీ అని జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావల్సిన కూడు, గుడ్డ, ఇంటి స్థలాల కోసం సిపిఐ ఉద్యమిస్తుందని, దోపిడీకి వ్యతిరేకంగా పేదప్రజలకు అండగా గత 98 సం॥లుగా ఉద్యమాలు చేపడుతుందన్నారు. దేశంలోనే పోడు భూముల పట్టాలు, వారి హక్కుల కోసం, స్వాతంత్ర్య సంగ్రామంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించడం జరిగిందని, కేంద్రంలోనే మతోన్మాద బిజెపి పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, రాష్ట్రంలో సిఎం కేసీఆర్ ఎన్నికల హామీలు నెరవేర్చాలని ఆ దిశగా ఎర్రజెండాలో నిజమైన దేశభక్తులు ఉన్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్, పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, మండల కార్యదర్శి తండ సందీప్, రవి, శ్రావణ్, ఫాతిమా, లింగ్యా నాయక్, చిరంజీవి, చిదిరాల జ్ఞానేశ్వర్, శంకర్, పద్మ, శ్రీనివాస్, సుధారాణి, జమున, పాల్గొన్నారు.



## పేదప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగ

**- జిల్లా కాంగ్రెస్ ఐ మాజీ సర్పంచ్ రామరాజు భిక్షపతి**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*

పేదప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగ అని శనిగపురం మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ ఐ మాజీ సర్పంచ్ రామరాజు భిక్షపతి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ 9వ వార్డులో వంగవీటి మోహనరంగ 35వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 జూలై 4న కృష్ణా జిల్లాలోని ఉయ్యూరులో జన్మించిన బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా అలుపెరుగని పోరు సాగించారని కొనియాడారు. రంగా పోరాట స్ఫూర్తి నాటి కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవానికి నాంది పలికిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా ఎన్నో ప్రజా ఉద్యమాలు నడిపి సామాన్యుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. పేద ప్రజలు తమ గుండెల్లో గూడు కట్టుకున్న ఒక విప్లవవాగ్నిని లేకుండా చేశారు. కానీ ఆ విప్లవం రగిల్చిన పోరాట స్ఫూర్తి, తెగింపు, సూర్యచంద్రులున్నంతవరకూ అణగారిన వర్గాల్లో ప్రజ్వరిల్లుతూనే ఉంటుందన్నారు. ఉన్నత వర్గాల చేతిలో బలవుతున్న ప్రజల ఉన్నత వర్గాల చేతిలో బలవుతున్న ప్రజల అభ్యున్నతి కోసమే బ్రతికిన రంగా ఎప్పటికీ చిరస్మరణీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంశెట్టి ఉప్పలయ్య, శంతన్ రామరాజు, రాశంఎట్టి వీరేందర్, వేల్పుల విష్ణు, తోట సురేష్, ఘంటా శ్రీనివాసరావు, కొక్కు రాంబాబు, సాగర్ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మ గర్జనను విజయవంతం చేయాలి

**- అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి కొండపల్లి కేశవరావు**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*

సర్వేజనా సుఖినోభవంతు అనే బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలు ఎదురవుతున్న సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్రాహ్మణ ఎట్రాసిటీ చట్టం తీసుకురావాలని అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి కొండపల్లి కేశవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శివాలయ ఆవరణలో ఏప్రిల్ 9న హైదరాబాద్‌లో పెరేడ్ మైదానంలో జరిగే బ్రాహ్మణ గర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయ పాలక మండలిలో బ్రాహ్మణులకు అవకాశాలు కల్పించాలని, సమాజంలో బ్రాహ్మణ ఉనికిని తెలియచేసేలా బ్రాహ్మణ గర్జనకు జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు రంగావఝ్జల సుధాకర శాస్త్రి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దిట్టకవి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కల్లూరి ప్రభాకర్, లక్ష్మాచార్యులు, పుల్లయ్య, పాకాల కృష్ణ, శ్రీకాంత్, శ్రీనివాస్, వెంకటరమణ, మురళీకృష్ణ, దుర్గాప్రసాద్, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## యాదవులు విద్యారంగంలో ముందుండాలి

**- తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్**

*మహబూబాబాద్, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*

సమాజంలో యాదవ కులస్తులు అన్ని రంగాలలో వెనుకబాటుతనానికి గురవుతున్నారని ముఖ్యంగా విద్యారంగంలో ముందుండాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు ఐక్యంగా ఉన్నప్పుడే అన్ని అవకాశాలు సాధించగలమని, సంఘ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు తోడ్పాడునందించాలన్నారు. ఈ సభలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు రేఖ దేవేందర్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు వెంకన్న, ప్రధాన కార్యదర్శి మహేష్, దిలీప్, జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూకల శ్రీకాంత్, పాల్గొన్నారు.



## పేదల పక్షాన పోరాడుతాం

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్**

*మరిపెడ, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*

పేద, బడుగు, బలహీన వర్గాల కార్మిక, కర్షకుల హక్కుల సాధన కోసం నిరంతరం సిపిఐ పోరాడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహావరణం ముందు సిపిఐ పార్టీ 98వ ఆవిర్భావ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టులు సమరశీల పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఏ పేదవారికి ఆపద వచ్చినా మేమున్నామని భరోసా కల్పించేది కమ్యూనిస్టులేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్, యాకయ్య, అంజి, వెంకన్న, రాములు, యుగంధర్, రమేష్, కార్తీక్, నారాయణ, కృష్ణ, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## రైతు బంధు పథకానికి ధరఖాస్తు చేసుకోవాలి

**- మండల వ్యవసాయాధికారి తిరుపతి రెడ్డి**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*

కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు రైతుబంధు పథకం ద్వారా లబ్ధి పొందేందుకు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎన్. తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 20వరకు కొత్తగా పాస్ పుస్తకం వచ్చినవారు ధరణిలో డిజిటల్ సంతకం అయినవారు, పాస్ పుస్తకం వచ్చి గతంలో రైతుబంధుకు ధరఖాస్తులు చేసుకోని రైతులు వెంటనే యాసంగి రైతుబంధు పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు సాయిచరణ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**- తహశీల్దారు పిల్లి రాంప్రసాద్**

*మరిపెడ, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*

నేడు మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాలులో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహశీల్దారు పిల్లి రాంప్రసాద్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. డోర్నకల్ నియోజక వర్గంలోని మరిపెడ, డోర్నకల్, కురవి, సీరోలు, దంతాలపల్లి, నర్సింహులపేట, చిన్నగూడూరు మండలాలలోని లబ్ధిదారులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావుతో పాటు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు.



## స్నేహితురాలి కుటుంబానికి సాయం

*కేసముద్రం, డిసెంబర్ 26, (ప్రభాతవార్త)*

తమ స్నేహితురాలు అకాల మరణానికి గురైతే ఆమె కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు ఆర్థికసాయమందించిన సంఘటన మండలంలోని అర్పనపల్లి గ్రామంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. అర్పనపల్లి గ్రామానికి చెందిన గోపాలమిత్ర సింగని సుధాకర్ భార్య సావిత్రి పది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందింది. కాగా ఈ విశయం తెలుసుకున్న ఆమె చిన్ననాటి స్నేహితులు (1997-98 ఎస్ఎస్‌సి బ్యాచ్) ఆమె ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మిత్రులు చాగంటి రాములు, గొట్టం సుభాష్ ఆధ్వర్యంలో స్నేహితులందరు కలిసి సేకరించిన రూ.50వేలను సావిత్రి పిల్లల పేరున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన పత్రాలను పిల్లలకు అందజేసారు. వారి చదువులకు అయ్యే ఖర్చును స్నేహితులమంతా కలిసి భరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్, సుధాకర్, శ్రీనివాస్, జానీ, విజేందర్‌లతో పాటు పలువురు అప్పటి ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు.

# కొమరంభీం పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడాలి

### -ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క

### -కొమరంభీం విగ్రహాన్ని ఆవిష్కరించిన ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క

*గార్ల, డిసెంబర్26 ప్రభాతవార్త:*

ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ఆనాడు నైజాం నవాబ్‌తో కొమరంభీం పోరాడిన పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని తమహక్కుల సాధనకోసం ఆదివాసీలు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని ములుగు శాసనసభ్యురాలు ధనసరి సీతక్క అన్నారు. సోమవారం తుడుందెబ్బ ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన ఆదివాసీల ఆరాద్యదైవం కొమరంభీం విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమే ముఖ్య అతిథిగా పాల్గొని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్స య్య, తుడుందెబ్బ, ఆదివాసీ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించింది. ఆదివాసీ ప్రజలు భారిసంఖ్యలో పాల్గొని సీతక్కకు తొలుత పూలతో ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అనంతరం స్థానిక నెహ్రూ సెంటర్ నుండి డిజె, డప్పు చప్పుడులతో విగ్రహం వరకు నిర్వహించిన ప్రదర్శనలో వారితో పాటు నడుచుకుంటువెళ్ళారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమే మాట్లాడుతు అన్నిరంగాలలో వెనుకబాటుతనానికి గురై అడవుల్లో దుర్భరమైన జీవితాలను గడుపుతున్న ఆదివాసీల కోసం ఆనాడు కాకతీయుల కాలంలో సమ్మక్క సారలమ్మ,లు పోరాటాలు చేసి ఆమప్రాణాలు ఆర్పించారని, నైజాం నవాబ్ నియంత పాలనను వ్యతిరేకంగా బెబ్బిలిలా గాండ్రిస్తు తరిమిని పోరాటయోధుడు కొమరంభీంని అన్నారు. ఏండ్లు గడుస్తున్నాయని, ప్రభుత్వాలు మారుతున్నా ఆదివాసీ హక్కులను పటిష్టంగా అమలు చేయక దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని సూచించారు. అటవీహక్కు చట్టాలను సమగ్రంగా అమలు చేయకుండా పోడును కొట్టుకొని చదను చేసుకొని ఎన్నో యేండ్ల నుండి భూములను సాగుచేసుకుంటున్నారని, సాగు చేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలు ఇవ్వకుండా భూమినే నమ్ముకొన్న సాగుదారులను అటవీభూముల నుండి గెంటివేయాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నారన్నారు. వందల ఎకరాలలో ఫాంహౌజ్ కట్టి విలాసజీవితాన్ని అనుభవిస్తు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆమే మండిపడ్డారు. తమస్వలాభంకోసం రాజ్యాంగాన్ని మార్చి కార్పోరేట్ సంస్థలకు అడవిసంపధను కట్టబెట్టాలని ప్రభుత్వం కుట్రలు చేసు _ందని, తమహక్కుల పరిరక్షణ కోసం కొమరంభీం పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ఆదివాసీలు పోరాటాలకు నడుంబిగించి ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని సీతక్క పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ముల్కనూరు, మద్దివంచ సర్పంచులు వట్టం జానకీరాణి, కుషినిబాబురావు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి, కొమరంభీం విగ్రహదాతలు మోకాళ్ళ రాంచంద్రు, వట్టం లింగరాజు, ఎట్టి రాందొర, నిర్మాణ కమిటి సభ్యులు బుచ్చిబాబు, శ్రీనివాస్, తుడుందెబ్బ, ఆదివాసీ సంఘం నాయకులు, సంఘం పెద్దలు, ఆదివాసీలు, తదితరులు పాల్గొన్నారు.



# హైలెవల్ బ్రిడ్జినిర్మాణ సమస్యను సీతక్క దృష్టికి...

### -అఖిలపక్షం ఆద్వర్యంలో వినతి

*గార్ల, డిసెంబర్26 ప్రభాతవార్త:*

పాఖాల యేటిపై సక్రమైన రహదారి మార్గం లేక రెండు పంచాయితీలకు చెందిన గ్రామాల ప్రజలు యేండ్లతరబడి అనేక అవస్థలు పడుతు ప్రమాదాల భారిన పడుతు తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రభుత్వాలు పట్టించుకున్న పాపానపోవడం లేదని శాసనసభ సమావేశాలలో పాఖాలయేటిపై హైలెవల్ వంతెన నిర్మాణసమస్యను గళం వినిపించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసికెళ్ళి పరిష్కారం కోసం కృషి చేయాలని అఖిలపక్షం బ్రిడ్జినిర్మాణ సాధన కమిటి ములుగు ఎమ్మెల్యేను కోరారు. సోమవారం స్థానికంగా నూతనంగా నిర్మాణం చేపట్టిన కొమరంభీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వచ్చిన సీతక్కను అఖిలపక్షం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి వినతి పత్రం అందించి కోరారు. అనంతరం రాంపురం సమీపంలోని పాఖాలయేటి చెక్‌డ్యాంను మండల కాంగ్రేస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, గార్ల2 ఎంపిటిసి పసుపులేటి సుజాత రామారావు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి, గోపాలపురం ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి, కాంగ్రేస్‌పార్టి నాయకులతో కలిసి సీతక్క సందర్శించి పరిశీలించారు. వర్షాకాలంలో కురిసి వర్షాలకు యేటి వరదలతో చెక్‌డ్యాం మీదుగా ప్రవహించడంతో మూడునెలలు గార్ల పట్టణానికి రవాణసౌకర్యాలు నిలిచిపోయి గ్రామస్తులు అనేక అవస్థలు, అత్యవసర పరిస్థితులు ఏర్పడి ఎన్నోఇబ్బందులను ఎర్కోంటున్నారని ఆమేకు వివరించారు. ఆమే సానుకూలంగా స్పందించి ఇక్కడి గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను సిఎం దృష్టికి తీసుకెళ్ళి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంకు నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో అఖిలపక్షం, బ్రిడ్జినిర్మాణ సాధనకమిటి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, గుండావెంకటరెడ్డి, మద్దివంచ సర్పంచ్ కుషిని బాబురావు, కందునూరి ఈశ్వరలింగం, ఏసుమల్ల రాజశేఖర్, జగదీష్, తదితరులున్నారు.



# పోడు సాగుదారులకు హక్కుపత్రాలు అందించాలి

### -ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క

### సర్వేలపేరుతో కాలయాపన చేయడం సరికాదు

*గార్ల, డిసెంబర్26 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టి సర్వేల పేరుతో కాలయాపన చేస్తు పోడుసాగుదారులకు హక్కుపత్రాలు అందించక నిర్లక్ష్యం చేస్తుందని, పభ్యపెట్టడం మాని పోడుసాగుదారులకు హక్కుపత్రాలు ఎప్పుడిస్తారో స్పష్టమైన సమాదానం ఇవ్వాలని ములుగు శాసనసభ్యురాలు ధనసరి సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని వర్తకసంఘ భవన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమే పాల్గొని మాటాడుతు కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టి అధికారంలోకి వచ్చి 2005లో అటవీ హక్కుచట్టాలను తీసుకరావడం జరిగిందని, పేదలు, గిరిజనులు రెండుతరాలుగా జీవించే విధంగా ఆరోచట్టాన్ని తీసుకరావడం జరిగిందని స్పష్టం చేశారు. కాని అధికార ప్రభుత్వం రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులతో దాఢులకు పాల్పడుతుందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక తీసుకవస్తున ప్రజావ్యతిరేక విధానాలు, అనుసరిస్తున్న విధానాలతో ప్రజల అలవాట్ల, సాంప్రదాయాల రక్షణకు గొడ్డలిపెట్టుగా మారాయని మండపడ్డారు. కార్పోరేట్ సంస్థలకు వందల ఎకరాల అడవిసంపదను దారాదత్తం చేయాలని, రాష్ట్రంలో ధనికులకు,భూస్వాములకు రైతుబంధు, సంక్షేమపథకాలను అందిస్తుండటంతో సామాన్యుడి అభ్యున్నతి ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టెందుకే రాహుల్‌గాంధి కాశ్మిర్ నుండి కన్యాకుమారి వరకు 3500కి.మిల పాదయాత్రను చేస్తుండగా, రకరకాల కారణాలతో పాదయాత్ర విజయవంతం కాకుండా ప్రభుత్వం ఆంక్షలు పెడుతుందని, ఎన్నికుట్రలు పన్నినా ఎన్ని సమస్యలు ఎదురైనా రాహుల్ పాదయాత్ర ఆగదని ప్రజల సహకారం ఎంతో ఉందని తెలిపారు. పోడుసాగుదారులకు హక్కుపత్రాలను వెంటనే అందించాలని లేని యెడలా కాంగ్రేస్ పార్టి ఆద్వర్యంలో అసెంబ్లీలో గళం వినిపిస్తు బయట పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, ఎంపిటిసిలు మాళోత్ వెంకట్‌లాల్, గుండెబోయిన నాగమణి, పసుపులేటి సుజాత రామారావు, మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, శంషాద్‌బేగం, మండల అద్యక్షురాలు గంగా, మెరుగు వినోద, తదితరులున్నారు.



# తొర్రూరు వార్త

## పేదల ప్రజలకు అండ సిపిఐ జెండా

*నెల్లికుదురు, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

బడుగు, బలహీన,పేద ప్రజలకు అండగా సిపిఐ పార్టీ జెండా,ఏజెండా



ఉంటుందని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి వరిపెల్లి వెంకన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఐ జెండా గద్దెవద్ద పార్టీ 98వ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...భూర్జువా పార్టీల ఆగడాలను అరికట్టుతూ పేద ప్రజల పక్షాన నిలపడుతుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి 10వేల ఎకరాల భూమిని పంచిన పార్టీ అన్నారు. ప్రజా సమస్యలపై ఎల్లవేళల సిపిఐ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి తూటి వెంకట్‌రెడ్డి, బైన స్వామి, చిర్ర వెంకన్న, చిర్ర సత్యనారాయణ, యాసం వెంకన్న, కొట్టె లక్ష్మి, పాల్గొన్నారు.

## దుర్గావాకర్స్ పరపతిసంఘం నూతన కార్యవర్గం

*జనగామ టౌన్, డిసెంబరు26 ప్రభాతవార్త :*

దుర్గావాకర్స్ పరపతి సంఘం యొక్క కార్యవర్గ సమావేశం సోమవారం జనగామలోని బతుకమ్మకుంటలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో



నూతన కార్యవర్గాన్ని, పరపతిసంఘం విధివిధానాలను నిర్ణయించి ఆమోదం తీసుకున్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా జైన రమేష్, ప్రధాన కార్యదర్శిగా గాదె వెంకటేశ్వర్లు, కోశాధికారిగా అక్కినపల్లి సిద్దారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా నాగిల్ల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా నర్ర గోపాల్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పరపతిసంఘం గౌరవ సభ్యులు పెద్దిరాజిరెడ్డి, చెంచారపు బుచ్చిరెడినడ, పల్ల తిరుపతిరెడ్డి, సుధగాని కుమారస్వామి, చింతల లక్ష్మణ్, బొంగోని శ్రీనివాస్, మందాడి శ్రీనివాస్‌రెడినడ, ఈదులకంటి మాధవరెడ్డి, కుర్రెముల శ్రీనివాస్, రమేష్, బైరగోని రాజ్‌కు మారన, రచ్చసుధాకర్, ఏనుగు అంజిరెడ్డి, ఆలేటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలలో పనులపై సమీక్ష

*బచ్చన్నపేట, డిసెంబరు26 ప్రభాతవార్త :*

శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థానం కొడ్వటూరులో సోమవారం మహాశివరాత్రి ఉత్స వాల ఏర్పాట్ల పరిశీలన సందర్భంగా వివిధ పనుల నిమిత్తం టెండర్లు ముగిసినందున దేవాదాయ మిగులు నిధల నుంచి 70లక్షల 60వేల నిధులు మంజూరు అయినందున రాజగోపుర నిర్మాణం, మెట్లు, గ్రానైట్, రేకుల షెడ్డు పనులను మరికొద్ది రోజుల్లో ప్రారంభించబడునని, వీటి గురించి పర్యవేక్షణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో గ్రామసర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి చిందం వంశీ, దేవస్థాన అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంటు లేదు...ఇంధనం లేదు..!

## జిసిసి పెట్రోల్ బంక్ పరిస్థితి
## వినియోగదారుల అసహనం



*గూడూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

కరెంట్ ఉంటేనే ఇక్కడ పెట్రోల్, డీజిల్ దొరుకుతుంది. లేకుంటే విద్యుత్ సరఫరా వచ్చేంత వరకు వినియోగదారులు పడిగాపులు కాయాల్సిందే. ఇది ఒకరోజు...రెండు రోజుల సమస్య కాదు...ఎనిమిది మాసాలుగా కరెంట్ లేనప్పుడల్లా వినియోగదారులకు తప్పని తిప్పలుగా మారింది. భారత్ పెట్రోలియం వారి ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థవారు నిర్వహిస్తున్న ఫిల్లింగ్ స్టేషన్ వద్ద నెలకొని ఉన్న పరిస్థితి ఇది. గూడూరు-కేసముద్రం ప్రధాన రహదారిపై మండలంలోని బొల్లెపెల్లి సమీపంలో ఏర్పాటు చేసిన ఈ పెట్రోల్‌బంక్ ప్రారంభించిన నాటి నుండి కరెంటు కష్టాల మధ్య నడుస్తున్నది. జిసిసి అధికారులు ఎనిమిది మాసాల క్రితం ఈ బంక్‌ను ఇక్కడ ప్రారంభించారు. అయితే బంక్ ప్రాంగణంలో విద్యుత్ సరఫరాకు ప్రత్యామ్నాయంగా జనరేటర్ లేదా బ్యాటరీలు ఏర్పాటు చేయని కారణంగా కరెంట్ లేనపుడు వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడ బంక్ అందుబాటులో ఉన్నదన్న ధీమాతో ఈమార్గంలో వెళ్లే వారు అటు కేసముద్రంలో కానీ ఇటు గూడూరులో కాని పెట్రోల్ కొట్టించుకోకుండా వచ్చి ఇక్కడ పెట్రోల్ పోయించుకుందామనుకున్నవాళ్లు కరెంటు లేనపుడు కంగు తింటున్నారు. ఈ ప్రాంత వ్యవసాయదారులు, స్థానిక వాహనదారులు కూడా తమ అవసరాల కోసం ఈ బంక్ లోనే పెట్రోల్, డీజిల్ ఖరీదు చేస్తారు. విదు ్యత్ ఉండని కారణంగా తరచుగా పెట్రోల్‌బంక్ పని చేయని పరిస్థితిలో వీరంతా ఇబ్బందులు పడుతున్నారు. అగ్రికల్చర్ లైన్ ద్వారా బంక్‌కు విద్యుత్ సరఫరా కనెక్షన్ ఇచ్చిన క్రమంలో నిరంతరాయంగా విద్యుత్ ఉండని పరిస్థితి ఉంటున్నదని నిర్వాహకులు వాపోతున్నారు. రైతుల నుండి బకాయి బిల్లుల వసూలు కొరకు ఈనెల 25 సాయంత్రం నుండి ఈ లైన్‌పై విద్యుత్ సరఫరా నిలిపివేసారని, సోమవారం రాత్రి వరకు కూడా సరఫరా లేని కారణంగా బంక్ పని చేయలేదని, వినియోగదారులకు సమాధానం చెప్పలేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. వాస్తవానికి పెట్రోల్ బంక్ నిర్వహణకు ప్రతే ్యక విద్యుత్ లైన్, ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు అవసరముంటుంది. ఇదే క్రమంలో ఈ సౌకర్యం ఏర్పాటు కొరకు సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం సెప్టెంబర్ మాసంలో ఎన్‌పిడిసిఎల్ వారిని అభ్యర్థించిన క్రమంలో వారు లైన్ ఎస్టిమేషన్ జారీ చేసారు. దాని ప్రకారం చెల్లింపులు జరిగిన తర్వాత గత మే మాసంలో బంక్‌ను ప్రారంభించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా అసలు ఇబ్బంది వేరే ఉంది. బంక్ నిర్వహణకు అవసరమైన విదు ్యత్ కొరకు తాత్కాలికంగా వ్యవసాయ సంబంధ విద్యుత్ లైన్‌పై కనెక్షన్ ఇచ్చిన కారణంగా తరచు ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయం వల్లనే బంక్‌లో ఇలాంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. విదు ్యత్ సరఫరా సౌకర్యం కొరకు పెట్రోలియం సంస్థ నుండి విద్యుత్‌శాఖ వారి ఎస్టిమేషన్ ప్రకారం రూ.2.21 లక్షలు చెల్లించినప్పటికీ ప్రతే ్యక లైన్, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయకుండా అగ్రికల్చర్ లైన్‌పై కనెక్షన్ ఇచ్చి వదిలేయడంతో ఈ పరిస్థితి నెలకొని ఉన్నట్లు జిసిసి, పెట్రోలియం అధికారులు చెపుతున్నారు. కాగా ప్రత్యేక విదు ్యత్ లైన్ కోసం మరో రూ.4లక్షలు చెల్లించాలని ఎన్‌పిడిసిఎల్ అధికారులు ఎస్టిమేషన్ జారీ చేసారని, వాటిని చెల్లించి నెల రోజుల్లో బంక్‌కు నిరంతర విద్యుత్ సరఫరా సౌకర్యం ఉండేలా చర్యలు చేపడతామని బిపిసి సేల్స్ అధికారి కృష్ణ తెలిపారు. స్థానిక విదు ్యత్ అధికారుల తీరు కారణంగానే ఇంతకాలం ఈ ఇబ్బంది ఎదురైందని, ఎక్కడ కూడా పె ట్రోల్ బంక్‌లకు అగ్రికల్చర్ లైన్‌పై విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన పరిస్థితులు లేవని, విద్యుత్ అంతరాయం కారణంగా అటు నిర్వాహకులు, ఇటు వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నదని వాస్తవమేనని అన్నారు.




## తూకంలో మోసం..!
### కొనుగోలు కేంద్రంలో దోపిడి
### బయటపడ్డ చేతివాటం
### ఆగ్రహించిన రైతన్న
### ఐకెపి అధికారుల నిర్వాకం
### కాంటాలు స్వాధీనం

*కేసముద్రం, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

వ్యాపారుల నుండి రైతులకు రక్షణ కల్పించాలని ప్రభుత ్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో కూడా రైతన్నలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో అమ్ముకునే దగ్గర కూడా మోసాలకు గురవుతున్నాడు. తూకంలో చేస్తున్న మోసం కారణంగా నష్టపోతున్నాడు. దొరికితేనే దొంగలు అన్న చందంగా వ్యవసాయ ఉత్పత్తులను ఖరీదు చేసే వారు తమ గుట్టు బయటపడే వరకు చేతి వాటం చూపుతునే ఉన్నారు. ఏకంగా మహాత్ముడి పేరుతో ఏర్పాటు చేసిన ఒక ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం తూకంలో జరుగుతున్న మోసాన్ని గుర్తించిన రైతన్నలు ఆ గ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగిన సంఘటన కేసముద్రం మండలంలోని అన్నారం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఆ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్థేషించిన దానికంటే ఎక్కువగా ధాన్యాన్ని తూకం వేస్తూ రైతన్నలకు దొరికిపోయిన వైనం ఆశ్యర్యానికి గురి చేస్తున్నది. రైతుల ఫిరా ్యదు మేరకు దీనిని పరిశీలించేందుకు వచ్చిన అధికారులే అక్కడి పరిస్థితిని చూసి అవాక్కయిన సంఘటన ఐకెపి సిబ్బంది నిర్వాకాన్ని బహిర్గతం చేస్తున్నది. రైతులు కొనుగోలు కేంద్రానికి తరలించిన ధాన్యాన్ని బస్తాకు 40 కేజీలు పెట్టి తూకం వేయాల్సిన చోట 44 కేజీలు పెడుతూ రైతులను బురిడి కొట్టిస్తున్న పరిస్థితిని సోమవారం రైతులు గుర్తించారు. తమకు జరుగుతున్న అన్యాయంపై గళం విప్పారు. ఏకంగా రోడ్డుపైకి చేరి ధర్నా చేపట్టారు. తాము అప్పులు తెచ్చి ఎంతో కష్టపడి పండించిన పంటను మార్కెట్లకు, కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే నాణ్యత లేదని, తేమశాతం ఎక్కువగా ఉందని వంకలు పెడుతూ కాంటాలు పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న పరిస్థితులు ఒకవైపు ఉంటే మరోవైపు తూకంలో కూడా మోసం చేస్తున్న పరిస్థితులు నెలకొంటున్నాయని రైతులు ఈ సందర్భంగా వాపోయారు. అన్నారంలోని ఐకెపి కొనుగోలు కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా 44 కిలోలతో తూకం వేస్తున్న తీరుపై రెండు రోజులుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నా ఎవరు పట్టించుకోని పరిస్థితిలో సోమవారం ధర్నా చేపట్టినట్లు తెలిపారు. కాగా రైతుల సోమవారం చేపట్టిన ఆందోళన నేపథ్యంలో డిసిఎస్ఓ నారాయణరెడ్డితో పాటు ఎస్ఐ రమేష్‌బాబు అన్నారం గ్రామానికి చేరుకొని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో మాట్లాడి వారిని శాంతింపజేసి తూకం జరుగుతున్న తీరును పరిశీలించారు. కాంటా వేసిన బస్తాలను తిరిగి పరిశీలించిన క్రమంలో ఒక్కో బస్తా 46 కెజీలు రావడంతో ఆశ్చర్యపోయారు. ప్రతి బస్తాను 40కిలోల600 గ్రాములు మాత్రమే తూకం వేయాల్సి ఉండగా ఒక్కో బస్తాను 43 నుండి 46 కెజీలు ఎలా తూకం పెడతారని నిర్వాహకులపై ఆ గ్రహం వ్యక్తం చేసారు. కాంటాలను కేసముద్రం పోలీస్‌స్టేసన్‌కు తరలించారు. కాగా తూకంలో జరిగిన మోసంపై విచారణ చేపట్టి భాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేసారు. తూకంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని ఈ అధికారులు హామీ ఇచ్చారు.



## స్వామినాథన్ కమీషన్ సిఫారస్‌లు అమలు చేయాలి
### గంగారంలో ఏఐపికెఎస్ ధర్నా

*గంగారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

రైతాంగం పండించిన పంటలన్నింటికీ స్వామినాథన్ కమీషన్ సిఫారసుల మేరకు కనీస మద్దతు ధరలను నిర్ణయించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపికెఎస్) జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రభాకరన్న డిమాండ్ చేసారు. స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలన్న డిమాండ్‌తో పాటు పలు రైతు సమస్యలపై గంగారం మండల కేంద్రంలో సోమవారం ఏఐపికెఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకరన్న మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన విధంగా రైతులకు మద్దతు ధరలు నిర్ణయించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదన్నారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి కనీస మద్దతు ధర గ్యారంటీ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసం కారణంగా రైతాంగం ప్రతి యేటా రూ.3లక్షల కోట్లు నష్టపోతున్నారన్నారు. పేద మధ్య తరగతి రైతుల రుణాలను మాఫీ చేసి రైతు ఆత్మహత్యలను అరికట్టాలన్నారు. కౌలు రైతుల సమస్యలు, మార్కెటింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. పోడు రైతులందరికీ హక్కు పత్రాలు జారీ చేయాలన్నారు. వృద్ధ రైతులకు నెలకు రూ. 5వేల వృద్ధాప్య పెన్షన్ అమలు చేయాలన్నారు. అభివృద్ధి పేరిట సేకరిస్తున్న భూములకు భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించడంతో పాటు సదరు రైతులకు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేసారు. రైతు సమస్యలపై ఈనెల 27న నిర్వహించనున్న ఛలో కలెక్టరేట్‌కు రైతులు పెద్దెత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ల్యాదెల్ల రాజు, ఏఐపికెఎస్ మండల నాయకులు జోగ రాములు, జెజ్జరి సురేష్, రమేష్, సందీప్, రాకేష్, చిన్నల క్ష్మయ్య, వెంకటయ్య, కాంతారావు, లక్ష్మి, సారమ్మ, భద్రమ్మ పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతర పోరాటం

*గూడూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని, సమ సమాజ స్థాపన సాధించే వరకు ఈ పోరాటాలు ఆగవని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు నర్ర శ్రావణ్ అన్నారు. సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమం నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న సిపిఐ పేద ప్రజల మధ్య సజీవంగా ఉంటుందన్నారు. తీవ్ర నిర్భంధాలు, నిషేధాలు కొనసాగించిన కాలంలోనే సిపిఐ తన ప్రజా పోరాటాలను ఆపలేదన్నారు. స్వాతంత్ర పోరాటమే కాకుండా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించి రాచరికాన్ని బద్దలు కొట్టిన ఘనత కూడా సిపిఐ పార్టీకి ఉందన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మాలోతు రవీందర్, చిరంజీవి, శ్రీనివాస్, నరేష్, మహేష్, అశోక్, సాగర్ పాల్గొన్నారు.



# గ్రామాల్లో అభివృద్ధి మరచిన పాలకులు

## కనపడని పారిశుద్ధ్యం,పట్టించుకోని గ్రామాధికారులు

*నడికూడ,ప్రభాతవార్త:*

గత కొన్ని నెలలుగా నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా గ్రామాల్లో పారిశుద్య పనులు కూడా అలాగే ఉన్నాయి.గ్రామాల్లో అనేక సమస్యలు నెలకొని ఉన్నా నిదులు లేవనే సాకుతో పాలకులు గ్రామాల్లో పనులు మరిచారు.గ్రామాధికారులు కూడా పట్టించుకోవడం లేదు గ్రామాల్లో ప్రజలు ఆరోపిస్తున్నారు.గ్రామాల్లో పారి శుద్య నిర్వహణ లేక ఎక్కడి చెత్త అక్కడే కనపడుతుంది.వాడలలో రోజుల కాలంగా చెత్తా చెదారం కూరుకుపోయి అద్వానంగా కనపడుతున్నాయి. చెత్త సేకరణ కూడా చేయడం లేదనే ఆరోపణలు పలు గ్రామాల్లో వినబడు







తున్నాయి.సైడ్ డ్రైనేజీలు క్లీనింగ్ లేక మురుగు నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయి.దీంతో వాతావరణంలో వచ్చే మార్పులతో సీజనల్ వ్యాదులు ప్రభలే అవకాశం ఉంది.విషజ్వరాలు సోకి ప్రజలు అనారోగ్య పాలయ్యే ప్రమాదం ఉంది.గ్రామాభివృద్ధి పై ఎవరి పట్టింపు లేకపోవడం వల్ల గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా అరకొర పనులతో కాలం ఎల్లదీస్తున్నారు.గ్రామపంచాయతీలకు కేంద్రం నిదులు జమయినా గ్రామాల్లో పనులు కావడం లేదని గ్రామాల్లో ప్రజలు మాట్లాడుకోవడం జరుగు తుంది.కాని చేసిన పనులకు బిల్లులు రావడం లేదని పలువురు సర్పంచ్‌లు మాత్రం ఆవేదన చెందుతున్నారు.అధికారులు పట్టించుకొని గ్రామాల్లో పారిశుద్య పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జూనియర్ కళాశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ పనులకు శ్రీకారం

## - ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

*మహబూబాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:*

నిత్యం పట్టణ ప్రజలు జిల్లా కేంద్రం నుండి దూర ప్రాంతాలకు వాకింగ్ వెళ్లడం జరుగుతుందని అలాంటి వారికి ఎంతో సౌకర్యంగా ఉండేందుకుగాను మున్సిపల్ పరిధిలో 11వ వార్డు ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మున్సిపల్ సాధారణ నిధులు ఏడు లక్షల యాభై వేలతో వాకింగ్ ట్రాక్ అభివృద్ధి పనులకు అలాగే నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, వార్డు కౌన్సిలర్ గుగులోతు బాలు నాయక్, మా



# గ్రామస్థాయి నుండి కాంగ్రేస్ పార్టీని బలోపేతం చేయాలి

**తెలంగాణలో రాబోయేది కాంగ్రేస్ ప్రభుత్వమే**

**కాంగ్రేస్ పార్టీ కార్యకర్త లకు రుణపడి ఉంటాను**

**కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి**

**ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క**

*ములుగు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*

గ్రామస్థాయి నుండి కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు మండల కేంద్రంలో కా ంగ్రేస్ పార్టీ ములుగు మండల 33 గ్రామాల అధ్యక్షులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీతక్క మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి గ్రామం, జిల్లా స్థాయి వరకు కాంగ్రేస్ పార్టీని బలోపేతానికి కృషి చేయాలన్నారు. కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు నా యొక్క కుటుంబ సభ్యులని వారికి తాను రుణపడి ఉంటామని తెలిపారు. కాంగ్రేస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ వస్తుందని రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె తెలిపారు. ములుగు మండలంలో కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నిరంతరం పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ ప్రసిడెంట్ ఆకుతోట చంద్ర మౌళిని సీతక్క శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపలి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి , 33 మంది గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.



# వైభవంగా అయ్యప్ప పంబ ఆరట్టు...

## -అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన మండలకేంద్రం

*కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలో అయ్యప్ప స్వామి పంబ ఆరట్టు



కార్యక్రమంను సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలోని ఉత్సవ విగ్రహన్ని ఆలయం నుండి గారెపల్లి చౌరస్తా, గ్రామ పురవీధుల గుండా శోభయాత్ర వైభవంగా సాగిం



ది. మహిళలు మంగళ హరతులతో స్వాగతం పలికి మొక్కులు చెల్లించారు. అయ్యప్ప స్వాములు భక్తి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అనంతరం పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలోని త్రివేణి సంగమ గోదావరి నదిలో స్వామి వార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్ గుప్తా, ఆలయ అర్చకులు గుండూరి భానుప్రసాద్ శర్మ, శ్రీరాంభట్ల కృష్ణమోహన్ శర్మ, జీవి శాస్త్రి, ఆలయ కమిటీ ప్రతినిధులు బచ్చు ప్రకాష్, పిచార రామకృష్ణ రావు, పెండ్యాల రంజిత్ కుమార్, జక్కు మొగిలి, గురుస్వాములు పసుల రాంచంద్రం, బొమ్మ ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, బీరెల్లి అంజయ్య తదితరులు శోభయాత్రలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పుట్ట మల్లన్న జాతర

*కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్‌పల్లిలో సోమవారం పుట్ట మల్లన్న జాతర అంగరంగ వైభవంగా జరిగింది. పుట్ట మల్లన్న దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. నియమ నిష్టలతో ఉండి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా సబ్‌స్టేషన్‌పల్లి గ్రామం ఆధ్మాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. శివస త్తులు, లక్ష్మీదేవరలు తమ పూనకాలతో తులతూగారు. అలాగే ఆలయం ఆవరణలో మల్లన్న దేవుని పట్నాలు వేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహిళలు బోనాలెత్తుకొని ఆలయం చుట్టరు ప్రదక్షిణలు చేసి స్వామి వారికి నైవేద్యం సమర్పించుకున్నారు. ప్రతి సంవత్సరం పుట్ట మల్లన్న దేవుని జాతర అంగరంగ వైభవంగ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా స్వామివారిని ప్రజాప్రతినిధులు, ముఖ్యులు దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం చుట్టురా చిరు వ్యా పారులు ఏర్పాటు చేసుకున్న తినుబండరాలు, ఇతరత్రా దుకాణాలల్లో భక్త లు, చిన్నారులు వస్తువులను కొనుగోలు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.

